

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం, 14 ఆగస్టు 2025 | 8 పేజీలు

చరిత్ర తిరగ రాసిన ఉప ఎన్నికలు

విశాలాంధ్ర-పులివెందుల: కడప జిల్లాలో పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలు చరిత్రను తిరగరాశాయని బిజెపి నాయకులు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, అనిల్‌కుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు మూడు దశాబ్దాల తర్వాత పులివెందుల ప్రాంతంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఈ ఉపఎన్నికలు ఓటర్లకు ఎంతో స్వేచ్ఛనిచ్చా యన్నారు ఎన్నికల కమిషన్ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఓటర్లు కూడా ఓటు వేయడానికి ఎంతో ఉత్సాహం కనబరిచారని తెలిపారు. కడప జిల్లాలో మున్ముందు జరిగే ఎన్నికల్లో ఇలాంటి స్వేచ్ఛయుత వాతావరణము కల్పించాలని వారు కోరారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు మా రెడ్డి లతా రెడ్డి, ముద్దు కృష్ణారెడ్డిలు విజయం సాధిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.

అరాచకాలకు పాల్పడింటే నామినేషన్ వేయలేరు

- ఓటమి భయంతోనే అవినాష్ ఎన్నికల బహిష్కరణ
- మంత్రి సవిత, ఎమ్మెల్యే ఆది, టిడిపి ఇన్‌ఛార్జ్ రవిలు స్పష్టీకరణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలలో అరాచకలకు పాల్పడి గెలుపు కోసం ప్రాకులాడి ఉంటే కూటమి ప్రభుత్వం ప్రత్యర్థులను నామినేషన్ కూడా వేయనిచ్చేది కాదని మంత్రి సవిత, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, 2లో

అందుకే రీపోలింగ్ బహిష్కరణ

- ఉప ఎన్నిక రద్దుచేయాలి - ఎంపీ అవినాష్‌రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికను రద్దు చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికలు ఏకపక్షంగా జరిగాయని, రీపోలింగ్ కూడా వన్‌సైడు జరగడం వల్ల తాము ఉప ఎన్నికను బహిష్కరిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికలు ఏకపక్షంగా జరిగాయని మొత్తం15 పోలింగ్ కేంద్రాలలో రీ పోలింగ్ నిర్వహించాలని ఈసీని కోరామన్నారు. కానీ ఈసీ మాత్రం 2లో

కౌంటింగ్‌కు పటిష్టమైన
భద్రతా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: పటిష్టమైన భద్రతా బలగాల మధ్య.. కౌంటింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. జెడ్పిటీసీ ఉప ఎన్నికలకు సంబంధించి.. బుధవారం సాయంత్రం కడప రిమ్స్ సమీపంలోని మౌలానా అబుల్‌కలాం ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల్లో.. పోస్టల్‌బ్యాలెట్ ఓట్లతో పాటు, పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్లతో నిక్షిప్తమైన బ్యాలెట్ బాక్సులను అత్యంత సురక్షితంగా భద్రపరచడం జరిగిందన్నారు. 2లో

ప్రశాంతంగా రీ పోలింగ్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి బుధవారం నిర్వహించిన రీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికలు సక్రమంగా జరుగలేదంటూ ఎంపీ అవినాష్‌రెడ్డి ఈసీని కోరారన్నారు. ఈసీ అన్ని విషయాలు పరిశీలించిన తర్వాత అచ్చవెల్లిలో 3నంబరు బూత్, కొత్తపల్లె బూత్ నంబరు 14లో రీపోలింగ్‌కు ఆదేశించింది. అచ్చవెల్లి పోలింగ్ బూత్‌లో 492ఓట్లకు 337మంది ఓటు వేశారు. 68.50శాతం పోలింగ్ నమోదైంది. అలాగే కొత్తపల్లెలో 1273ఓట్లకు 691మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక్కడ 54.28శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈ రెండు పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక గురువారం కౌంటింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో అభ్యర్థుల విజయాలపై దృష్టి సారించారు.

ఆధునిక బోధనా పద్ధతులు అనుసరించాలి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్ సూచన

విశాలాంధ్ర-రాయచోటి: అంగన్వాడీ సెంటర్లలో ఈసిసి (ప్రారంభ బాల్య సంరక్షణ) కార్యక్రమాల ద్వారా పిల్లలకు ఆధునిక బోధనా పద్ధతులు అనుసరించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి వివరించారు. బుధవారం అమరావతి సచివాలయం నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కేంద్రం నుంచి కలెక్టర్‌తో పాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ హైమావతి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఈసిసి కార్యకలాపాలు పిల్లల మానసిక, శారీరక, భాషా, సామాజిక అభివృద్ధికి అత్యవసరమన్నారు. కాస్ట్ అండ్ పేస్ లెర్నింగ్ పద్ధతులు పిల్లల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. జిల్లాలోని 11ప్రాజెక్టుల పరిధిలోని 2,275 అంగన్వాడీ కేంద్రాల్లో 35,248 మంది పిల్లలకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య అందిస్తున్నామని వివరించారు. అలాగే తల్లిదండ్రులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి, పిల్లల అభ్యాసనకు అనుకూల వాతావరణం సృష్టించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా
కేంద్ర బలగాలతో జరిపించారా..

- జగన్‌కు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సూటి ప్రశ్న

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక సంస్థల ఎన్నికలను ఎప్పుడైనా కేంద్ర బలగాలతో జరిపించారా అంటూ వైసిపి అధినేత జగన్‌ను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పులివెందులలోని ఆయన స్వగృహంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ 2020 వైసిపి ప్రభుత్వ హయాంలో 2020లో స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగాయన్నారు. ఈ ఎన్నికలు ఏకపక్షంగా జరుగలేదా అన్నారు. ..మిగతా 2లో

అరాచకాలకు పాల్పడింటే నామినేషన్ వేయలేరు

మొదటి పేజీ తరువాయి

టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జ్ బీటెక్ రవిలు స్పష్టీకరించారు. బుధవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పులివెందుల మండలంలోని జడ్పీటీసీ ఉప ఎన్నికలలో భాగంగా బుధవారం అచ్చవెల్లిలోని పోలింగ్ బూత్ 3, కొత్తపల్లిలోని పోలింగ్ బూత్ 14లలో రీపోలింగ్ జరుగుతున్నాయని, వైసిపి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి రీపోలింగ్ బహిష్కరిస్తున్నట్లు మాట్లాడడం ఓటమిని అంగీకరించినట్లేనని పేర్కొన్నారు. మంగళవారం ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని దీనిని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘాన్ని, టిడిపి నాయకులను, పోలీసు యంత్రాంగాన్ని తప్పుపట్టడం సరికాదన్నారు. వైసిపి నాయకులకు అరాచకం, అసాంఘిక సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడం ఇష్టం లేదని విమర్శించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎన్నికలు జరిగాయని అందువల్లే వైసిపి అధినేత జగన్, కడప ఎంపీ అవినాష్‌రెడ్డిలు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. రీ పోలింగ్ జరుగుతున్న 3, 14 బూతులలోని ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. పులివెందుల జడ్పిటిసి స్థానంలో లతారెడ్డి గెలవబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పేర్ల పార్థసారథి రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాటంలో వెన్నుచూపని యోధుడు

- దేశభక్తి స్ఫూర్తిని, చాటిన స్వాతంత్ర్య సమరయోధుడు యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి

విశాలాంధ్ర-సుండుపల్లె: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా. జిల్లాలోని ప్రముఖ స్వాతంత్ర సమరయోధుల జీవిత గాధ బ్రిటీష్ పాలకుల అణచివేత, అకృత్యాలకు ఎదురొడ్డి ధైర్యసాహసాలు ప్రదర్శించి దేశభక్తి స్ఫూర్తి నిచ్చిన ఉమ్మడి జిల్లా మేలు రత్నం. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి. వీరి జీవితం ఎన్నో చారిత్రక సంఘటనల సమాహారం. స్వాతంత్ర పోరాట సమయంలో అనేక కీలక ఘట్టాలలో వీరు పోషించిన పాత్ర.. ప్రదర్శించిన సాహసం ,త్యాగాలు చిరస్మరణీయం.వీరి స్వగ్రామం సుండుపల్లి రెడ్డివారిపల్లెలో 1915 లో అక్టోబర్ నెలలో జన్మించారు.తండ్రి నాగిరెడ్డి, తల్లి రామలక్ష్మమ్మలు. జీవిత భాగస్వామి వై.ఐసమ్మ. పిల్లలు 4 కుమారులు మరియు 3 కుమార్తెలు. సామాజిక స్థానంతో అలరాలే కుటుంబం వీరిది. ఉమ్మడి జిల్లా.. ప్రస్తుత అన్నమయ్య జిల్లాలోని టి సుండుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం మొదలు పెట్టిన వీరు,నందలూరులో ఉన్నత పాఠశాల విద్యను, ఇంటర్మీడియట్ మదనపల్లిలో, మద్రాసులోని విశ్వవిద్యాలయంలో డిగ్రీ పట్టా పొందారు.గాంధేయ మార్గంలో స్వాతంత్ర్యం సాధన కొరకు పోరాటం సాధించే దేశభక్తి మార్గాన్ని వీరు ఎన్నుకున్నారు. ఉద్యమాలు, సత్యాగ్రహాలు, పోరాటాలు, అజ్ఞాతవాసం, కారాగారవాసం, లాఠీ దెబ్బలు, ఉపవాసాలు, ఉపన్యాసాలు వీరి జీవితంలో భాగంగా మారాయి. సుభాష్ చంద్రబోస్, మార్గాంట్ కజిన్,మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి,ఇందిరా గాంధీ అనేకమంది నాయకుల స్ఫూర్తితో వీరు కలిసిమెలిసి పోరాటం సాగించారు. నీలం సంజీవరెడ్డితో ప్రారంభమైన పరిచయాల పరంపరలు ఎందరెందరో జాతీయ, అంతర్జాతీయ స్థాయి నాయకులతో కలిసిమెలిసి దేశం కోసం పోరాటం చేశారు. ఉద్యమంలో విజయవాడ నుంచి రహస్య సర్కులర్ పంపించి జిల్లా వ్యాప్తంగా పంచగలిగిన మొదటి కార్యకర్త. ఆచార్య ఎన్జీరంగా, టంగుటూరి ప్రకాశం, తిమ్మారెడ్డి, సర్దార్ గౌతు లచ్చన్నల సన్నిహిత పరిచయంతో ఉమ్మడి జిల్లా కడపలో ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారు. స్వాతంత్రానంతరం వీరు అనేక పదవులను అలంకరించారు. శాసనమండలి, పార్లమెంటులో సైతం తమ వాణిని వినిపించారు. ఐక్యరాజ్య సమితిలో భారతదేశ ప్రతినిధి బృంద సభ్యునిగా పాల్గొన్నారు. అలాగే ఆయన చివర వరకు దేశం గురించి పరితపించారు. 1949లో జయప్రకాష్ నారాయణను కడపకు ఆహ్వానించి సోషలిస్టు భావాలకు బలం చేకూర్చిన ఆలోచనపరుడు. అలాగే రాష్ట్రపతి పదవికి ఇందిరాగాంధీ బలపరిచిన వారికి మన రాష్ట్రం నుంచి మద్దతు సాధించిన క్రియాశీలి. జిల్లాలో 1940 - 41 వరకు వ్యక్తిగత సత్యాగ్రహ ఉద్యమాన్ని నిర్వహించి రూ.500/- జరిమానా మరియు మూడు నెలలు వేలూరు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించారు. తరువాత అతను అరెస్టు చేయబడి 1942 నుండి1944 వరకు వేలూరు, తంజావూరు జైల్లలో నిర్బంధించబడ్డారు. 1942 నాటి ప్రసిద్ధ ఆంధ్రా పిసిసి సర్క్యులర్ ప్రకారం క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో బ్రిటీష్ వారితో ఏ విధంగానైనా సంఘటితమై పోరాడాలని జిల్లావ్యాప్తంగా ప్రజలకు ఆయన ఉద్బోధించారు.క్విట్ ఇండియా ఉద్యమం సమయంలో డిసెంబర్ 1942లో అరెస్టు చేసి నిర్బంధించబడటానికి ముందు అతను భూగర్భంలో పనిచేశాడు. డిసెంబర్ 1944 వరకు వెల్లూరు మరియు తంజావూరు జైల్లలో ఉన్నారు. అతను రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడు, భారత జాతీయ కాంగ్రెస్ సభ్యునిగా భారతదేశ పార్లమెంటు ఎగువ సభ అయిన రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించాడు.రాయచోటి నుండి మునుపటి మద్రాసు శాసనసభ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ యొక్క శాసనసభ సభ్యుడు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ద్వారా ఎమ్మెల్సీగా కూడా ఎన్నికయ్యారు. ఆదినారాయణరెడ్డి డిసిసి అధ్యక్షునిగా కూడా పనిచేశారు. మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటులో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. కడప 'ఆజాద్ హింద్'లో తెలుగు వారపత్రికకు సంపాదకులుగా ఉన్నారు.1940-49 వరకు కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశాడు. 1952లో ఆహార సంక్షోభం ఏర్పడినప్పుడు , కరువు సమయంలో ప్రజల కష్టాలను వివరించడానికి, సహాయక కార్యక్రమాలు జరిగేలా చూడడానికి రాయచోటికి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సి.రాజగోపాలాచారిలను ఆహ్వానించారు. అప్పటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ,లాల్ బహదూర్ శాస్త్రి , ఇందిరా గాంధీ మరియు సర్వేపల్లి రాధాకృష్ణన్‌లతో సహా అనేక మంది భారత జాతీయ కాంగ్రెస్ నాయకులతో సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నాడు. తర్వాత 1969లో ఏఐసీసీ సభ్యునిగా ఎంపికయ్యారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీకి సాన్నిహిత్యం కారణంగా ఆయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో అధికార కేంద్రంలో ఒక భాగంగా పరిగణించబడ్డారు. 1965-69లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడిగా పనిచేశారు. వీరు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ డైరెక్టర్‌గా కూడా మూడు సంవత్సరాలు పని చేశారు. అతను 1952 నుండి 1954 వరకు మద్రాసు రాష్ట్రంలోని రాయచోటి నుండి శాసనసభ సభ్యునిగా మరియు 1954 నుండి 1962 వరకు ఆంధ్ర ప్రదేశ్‌లోని రాయచోటి నుండి శాసనసభ సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1964 మరియు 1982లో ఆంధ్రప్రదేశ్ నుండి పార్లమెంటు, రాజ్యసభ సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యాడు. జూన్ 1974 లో ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికయ్యాడు.1949-1988 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో కొనసాగిన కార్యసాలి. దేశంలోనే కాకుండా ఇతర దేశాలు ఈజిప్ట్, సుడాన్, అల్జీరియా, ఐరోపా,ఆఫ్రికా దేశాలలో పర్యటించిన నాయకుడు. జట్కా బండితో పయనిస్తూ దేశవ్యాప్తంగా కలియా తిరుగుతూ చివరి శ్వాస వరకు దేశ ఔన్నత్యం కోసం పోరాడిన యోధుడు. భారత రాష్ట్రపతి డాక్టర్ శంకర్ దయాల్ శర్మ నుంచి దామపత్రం అందుకున్నారు.

కౌంటింగ్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

కౌంటింగ్ హాలులో ఓట్లలెక్కింపు సజావుగా, సౌకర్యవంతంగా జరిగేలా సెటప్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామన్నారు. ఓట్ల లెక్కింపు కోసం ఓట్ల లెక్కింపు కోసం ఇప్పటికే సిబ్బందిని ఏర్పాటు చేసి.. మైక్రోఅబ్జర్వర్లు, కౌంటింగ్ ఏజెంట్లు, సూపర్వైజర్లను నియమించి కౌంటింగ్ పై వారికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. రౌండ్ల వారీగా కౌంటింగ్ సమాచారం కోసం మీడియా సెంటర్ నుకుడా ఏర్పాటు చేశామన్నారు. ఏ చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, ఏఆర్వోలు జాన్ ఇర్విన్, రంగస్వామి, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా కేంద్ర బలగాలతో జరిపించాలా

మొదటి పేజీ తరువాయి

నామినేషన్లను ఉపసంహరించుకోమని బెదిరించడం, ఒకవేళ ఉప సంహరించుకోకపోతే దానిని నిరాకరిస్తే దాడులు చేయడం, కొన్ని చోట్ల ఫోర్జరీలు చేసి నామినేషన్లను విత్‌డ్రా చేసిన హీనమైన చరిత్ర జగన్‌దే అన్నారు. 2023లో తాను శాసన మండలికి అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో ఎంపీ అవినాష్‌రెడ్డి సూచనల మేరకు లింగాలలో పోలింగ్ బూత్‌లోకి గూండాలు చొరబడి తమ ఏజెంట్లపై దాడులు చేశారన్నారు. కడప కార్పోరేషన్ ఎన్నికలలో సుమారు 40 మంది తమ పార్టీ అభ్యర్థులను బెదిరించారన్నారు. దీంతో 40మంది వైసిపి కార్పోరేటర్లుగా ఏకగ్రీవంగా చేసుకున్న విషయం జగన్ గుర్తుంచుకోవాలన్నారు. 2023 మార్చి 18వ తేదీన తాను శాసన మండలి సభ్యుడిగా విజయం సాధించానన్నారు. కానీ అప్పటి ఎన్నికల అధికారి నాగలక్ష్మిని బెదిరించి ధ్రువీకరణ పత్రాలు అందివ్వకుండా తనను దాదాపు 12గంటల పాటు హింసకు గురిచేశారన్నారు. అప్పట్లో వైసిపి గూండాలు నానా బీభత్సం సృష్టించారన్నారు. ఒకప్పుడు జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాయచోటి శాసన సభ ఎన్నికల్లో ప్రస్తుత మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి తండ్రిని వేలాది మంది గూండాలను తీసుకెళ్లి గెలిపించలేదా, వీటన్నటికి జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో దొంగ ఓట్లు వేశారని రీపోలింగ్ జరపాలని ఎంపీ అవినాష్‌రెడ్డి ఈసీని కోరారన్నారు. అయితే వైసిపి ప్రభుత్వ హయాంలో ఎన్నికల అధికారిగా నియమించిన నీలం సాహ్ని అన్ని విషయాలు పరిగణలోకి తీసుకుని రెండు బూత్‌లలో రీ పోలింగ్‌కు ఆదేశించారన్నారు. ఎప్పుడైనా ఒకరిపై నిందలు వేసేటప్పుడు వారు అనుసరించిన విధానాలను గుర్తుకు తెచ్చుకోవాలని హితవు పలికారు. జగన్ హయాంలో వందల మంది పోలీస్ అధికారులను సస్పెండు చేశారన్నారు. కానీ ఇప్పుడు పోలీస్ అధికారులపై నిందలు వేయడం సబబుకాదన్నారు. తాము గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పోరాడామన్నారు. కుప్పం మున్సిపల్ ఎన్నికలలో టిడిపిని అవమానపరచారన్నారు. తాము గతంలో ఇలాంటి విషయాలల్లో ఎదురొడ్డి పోరాడామని, వైసిపి నాయకుల మాదిరిగా పారిపోలేదన్నారు. ఎన్నికలు అన్న తర్వాత రణరంగాన్ని తలపిస్తాయి. పోరాడాలేకాని పారిపోకూడదన్నారు. మీ ఏజెంట్లు పారిపోవడం జగన్ బేలతనాన్ని గుర్తుచేస్తుందన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రశాంతగానే జరిగిందని, ఓటమి భయంతో నిందలు మంచిదికాదని ఆయన హితవు పలికారు. సమావేశంలో టిడిపి సీని యర్ నాయకుడు బొజ్జా మైసూరారెడ్డి పాల్గొన్నారు.

అందుకే రీపోలింగ్ బహిష్కరణ

మొదటి పేజీ తరువాయి

కేవలం రెండే రెండు పోలింగ్ బూత్‌లలో నిర్వహించాలని ఆదేశాలివ్వడం ప్రజాస్వామ్యాని అపహాస్యం చేసినట్టున్నారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద టిడిపి కార్యకర్తలు వందల సంఖ్యలో తిష్టవేసి వైసిపి ఓటర్లను భయబ్రాంతులకు గురిచేశారన్నారు. ఓటు వేయనీయకుండా అడ్డుకోడంతో పాటు దౌర్జన్యానికి దిగారన్నారు. అలాగే ఒక పథకం ప్రకారం ఓటరు స్లిప్పులను టిడిపి నాయకులు చేజిక్కించుకుని యధేచ్ఛగా దొంగ ఓట్లు వేశారన్నారు. పోలీసులు కూడా అధికార నాయకులకే వంత పాడారన్నారు. ఆది నుంచి తాము ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామన్నారు. ఇక్కడ ఎన్నికలు సజావుగా జరిగేటట్టు లేవని చెబుతున్నా ఈసీ ఒకింత ఆలకించకలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త సంస్కృతికి తీసుకువచ్చారని తెలిపారు. అందుకు ప్రజా స్వామ్యబద్ధంగా జరిగాల్సిన ఉప ఎన్నికలను ఈసీ ఆపహాస్యం చేసిందని అవినాష్‌రెడ్డి వెల్లడించారు. ఏజెంట్లను పోలింగ్ బూత్‌లలోకి వెళ్లకుండా అడ్డుకుని ఎలా ప్రజాస్వామ్యయుత ఎన్నికలంటారని ప్రశ్నించారు. టీడీపీ గూండాలు చేసిన అరాచకం బయటకు రాకుండా ఉండాలనే అర్ధరాత్రి 2గంటలకు రెండు బూత్ లలో రీపోలింగ్ ప్రకటించారని ఆవేదన వ్యక్తము చేశారు. అరాచకాలను కప్పిపుచ్చేందుకు, కోర్టుకు వెళ్తామన్న భయంతోనే ఇలా రెండు బూత్ లలో రీపోలింగ్ ప్రకటించారన్నారు. పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు సైతం రీపోలింగ్ బహిష్కరణవెంటనే వెబ్ కాస్టింగ్ అభ్యర్థులకు ఇవ్వాలని, భారీ ఎత్తున అక్రమాలను ఆధారాలతో సహా నిరూపిస్తామన్నారు. వైఎస్సార్సీపీ దొంగ ఓటర్లను గుర్తించిన తర్వాత అన్ని పోలింగ్ బూత్‌లలో మళ్లీ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

దేవపట్ల సహకార బ్యాంక్ చైర్మన్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-సంబేపల్లె: దేవపట్ల సహకార బ్యాంక్ చైర్మన్‌గా దుద్యాల గ్రామం మల్లూరు కోటేశ్వర్ రెడ్డి బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. కమిటీ మెంబర్లుగా ఎస్.సోమవరం గ్రామానికి చెందిన రాళ్లపల్లి వేణుగోపాల్ నాయుడు, గురిగింజకుంట గ్రామానికి చెందిన గురిగింజకుంట కృష్ణమనాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి సహకార బ్యాంకు ద్వారా రుణాలను కల్పిస్తామన్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన వీరిని రైతులు నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో

టిడిపి నాయకులు సూరెకరాల రంగారెడ్డి, టిడిపి యువగలం మండిపల్లి సిద్ధారెడ్డి, ఆలం సాబ్, జయరాం, అఖండ నాయక్, ఆవుల శేఖర్ రెడ్డి, సంబేపల్లె సింగిల్ విండో అధ్యక్షుడు మోటకట్ల శివ ప్రసాద్ రెడ్డి, భయ్యా రెడ్డి, సాంబశివారెడ్డి, ఎద్దుల చిన్నప్ప, సొసైటి కార్యదర్శి అన్సర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీ

- ఇద్దరు డ్రైవర్లకు గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లె: రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు డ్రైవర్లు గాయపడ్డారు. ఈ సంఘటన బుధవారం మదనపల్లె మండల పరిధిలో జరిగింది. తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం మేరకు.. కుప్పం, ఒడ్డిపల్లికి చెందిన డ్రైవ ర్ నారాయణ స్వామి(30) టెంపోలో మదనపల్లె టమోటా మార్కెట్ కు బయలు దేరాడు. హైదరాబాదుకు చెందిన వెంకట దుర్గా రావు(45) లారీలో పలమనేరుకు బయలు దేరాడు. మార్గమధ్యంలోని 150మై లు వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు లారీ ల్లోని డ్రైవర్లు ఇద్దరూ గాయపడ్డారు. ప్రమా దాన్ని గమనించిన స్థానికులు బాధితులను 108లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు బాధితు లను ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. తాలూకా పోలీ సులు విచారిస్తున్నారు.

యానాది కుటుంబాలపై దౌర్జన్యాలు నశించాలి

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని అరికెల రెవెన్యూ పంచాయతీ గౌనివారిపల్లిలో యానాదులపై నారాయణరెడ్డి తన తమ్ములు చేస్తున్న దౌర్జన్యానికి వ్యతిరేకంగా సిపిఐ నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించి పరిశీలించి, రామసముద్రం తహసిల్దార్ మహమ్మద్ అజారుద్దీన్‌కి వినతి పత్రాన్ని ఇచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ గౌనివారిపల్లిలో సర్వేనెంబర్ 29లో 2.60 సెంట్లు ప్రభుత్వ భూమి గుట్ట వరంబోకు కలదని, అందులో 2005 సంవత్సరంలో అక్కడే నివసిస్తున్న యానాదు కుటుంబాలకు ఏడు కుటుంబాలకు ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేస్తూ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. గౌనివారి పల్లి గ్రామానికి దగ్గర్లో ఉన్న అటవీ ప్రాంతంలో పదిమంది యానాది కుటుంబాలు అక్కడక్కడ గుడిసెలు నిర్మించుకొని అటవీ సంపదపైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, ఆ భూమిలో ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, యానాది కాలనీలో నివసిస్తున్న ప్రజలు ప్రయత్నం చేస్తే పెత్తందారుడైన నారాయణరెడ్డి తన వర్గీయులు 100మందిని తీసుకొని వచ్చి, యానాది కుటుంబాలపైన దాడులు చేస్తూ మహిళలను అసభ్యకరంగా తిడుతూ, యానాది కుటుంబాలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. యానాదులను కులం పేరుతో దూషిస్తూ మీకెందుకు ఇండ్లు మీరు అడవుల్లో గుట్టల్లో బతకండి అని తిడుతూ, సర్వేనెంబర్ 29లో ఉన్న భూమి మా స్వాధీనంలో ఉంది, ఈ భూమిలో మీరు అడుగుపెడితే మిమ్మల్ని చంపుతామని బెదిరిస్తున్నారన్నారని పేర్కొన్నారు. 25సంవత్సరాలుగా నివసిస్తున్న యానాది కుటుంబాలను ఖాళీ చేయించే ప్రయత్నం నారాయణరెడ్డి వర్గీయులు చేస్తున్నారని మండిపడ్డారు. అధికారులు తక్షణమే స్పందించి బాధిత యానాదులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మోహన్‌రెడ్డి, రామమూర్తి, వేణు, శ్రీకాంత్, రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం

విశాలాంధ్ర-రాయచోటి: కొందరు మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకుంటున్నారని, సమాజంలోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను విక్రయించే లేదా వినియోగించు వారి వివరాలను పోలీసు శాఖకు అందించి అలాంటి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం యాంటి డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండి ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు తమ వంతు కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసు శాఖకు తెలియచేస్తానని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు.

రాహుల్ అరెస్టు అప్రజాస్వామికం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ప్రాణవాయువు లాంటివని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం గుంటూరులో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికలకు సక్రమమైన, సమగ్రమైన ఓటర్ల జాబితా అనేది అతి ప్రధానమైన అంశం. అటువంటి ఓటర్ల జాబితాలో తప్పొప్పులు, అవకతవకలు ఉన్నా, వాటిని సరిదిద్దండి అని చెప్పడానికి కాంగ్రెస్ నేతలు లోకసభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వన దాదావు 300మంది ఎంపీలు ఢిల్లీలో ఎన్నికల కమిషన్ కలిసే దానికి పోతే ఎన్నికల కమిషన్ అపాయింట్మెంట్ ఇవ్వకపోవడమే కాకుండా రాహుల్ గాంధీ గారిని మిగతా ఎంపీలను అరెస్టు చేయడం అనేది ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ రాష్ట్ర క్రమశిక్షణా సంఘం చైర్మన్ లింగంశెట్టి ఈశ్వర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నల వెంకట రెడ్డి, పిసిసి ప్రదాన కార్యదర్శి గద్దం విజయ్‌కుమార్, సీనియర్ నాయకుడు కొమ్మినేని సురేష్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మున్సిపాలిటీలో కరోనా సమయం నుండి పనిచేస్తున్న డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులను జూన్ 2025 నుంచి దాదాపు వేతనాలు ఆపేశారు. అప్పటికే పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలు చెల్లించకుండా కార్మికులకు ఆపేశారని, ఆందోళనలు ఫలితంగా రెండు నెలల వేతనాలు చెల్లించారని మిగతా పెండింగ్లో ఉన్న నాలుగు నెలలు వేతనాలు చెల్లించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ముభారక్ కోరారు. బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో డైలీ వేజెస్ కార్మికులతో నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఇప్పటికే పలు దఫాలుగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించి సంబంధిత జిల్లా కలెక్టర్, మదనపల్లి సబ్-కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించినట్లు తెలిపారు. పాలకులు, అధికారులు ఇప్పటికైనా స్పందించి కార్మికులక వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మదనపల్లి కార్యదర్శి చలపతి నాయుడు, డైలీ వేజెస్ పారిశుధ్య కార్మికులు మల్లికార్జున, నరసమ్మ, మునిచంద్ర, నర్సింహులు, వెంకటశివ, సలీమాబీ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ముఖ్యం

విశాలాంధ్ర-రాయచోటి: సమాజంలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు కమ్యూనికేషన్స్ అండ్ స్కిల్స్ ముఖ్యమని ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ జావిద్ ఖాన్ అన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ అంశాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జావిద్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రధానమైన ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత లక్ష్యం స్పష్టంగా నిర్ణయించుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూ స్కిల్స్, తరచుగా అడిగే ప్రశ్నలు, వాటి సమర్థవంతమైన సమాధానాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్, అంకగణిత, రీజనింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. కళాశాల డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని పూర్తిగా ఉపయోగించుకొని ఉద్యోగ అవకాశాలను పెంపొందించుకోవాలని, ఉన్నత స్థానాలను అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: కక్షిదారులకు అవగాహన కల్పించి ఎక్కువ కేసులు రాజీ మార్గంలో పరిష్కారమయ్యే విధంగా ప్రతి ఒకరూ బాధ్యతగా పనిచేయాలని న్యాయవా దులు, పోలీసు అధికారులను ఉద్దేశించి జూనియర్ సివిల్ జడ్జి గురు అరవింద్ అన్నారు బుధవారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో సెప్టెంబర్ 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను పురస్కరించుకుని నాలుగు మండలాల పోలీసు అధికారులతో పాటు న్యాయవాదులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ బాధ్యతతో ప్రతి ఒకరూ కక్షిదారులతో మాట్లాడి వారు రాజీ అయ్యే విధంగా సర్దిచెప్పి కేసులకు పరిష్కారం చూపాలన్నారు. జాతీయలోక్ అదాలత్ వేదికగా ఒకే రోజులో కేసుల సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం, కలకడ, కలికిరి ప్రాంతాల సీఐలు రాఘవరెడ్డి, లక్ష్మన్న, అనీల్ కుమార్లు నాలుగు మండలాల ఎస్సైలు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవిప్రకాష్, సెక్రటరీ ప్రసాద్, న్యాయవాదులు ద్వారకనాథ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

సర్కార్ బడుల్లో వందశాతం ఉత్తీర్ణత ఉండాలి

విశాలాంధ్ర- పెద్ద తిప్పసముద్రం: ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం 100శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్య బోధనం ఉండాలని సబ్‌కలెక్టర్ కళ్యాణి అన్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాల, తాసిల్దార్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదర్శ పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాబోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తనిఖీ చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. తాసిల్దార్ కార్యాలయంలో రికార్డును పరిశీలించి అర్జీలపై సత్వర చర్యలు తీసుకోవాలని తాసిల్దారును ఆదేశించారు. భూ సర్వేపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పర్యటనలో తాసిల్దార్ శ్రీరాములు నాయక్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

యువత మంచి అలవాట్లను అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: సమాజంలో యువత మంచి అలవాట్లను అలవర్చుకుని ఆరోగ్యంగా జీవించే విధంగా నడవడికలు ఉండాలని హెచ్ఎం శ్రీదేవి అన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో హెచ్ఐవీ ఎయిడ్స్ నివారణ, నియంత్రణ మండలితో పాటు ఆర్ఆర్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా, ఐఈసీ హెచ్ఐవీ ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు మునుపు పట్టణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది సంయుక్తంగా సైకిల్ ర్యాలీ నిర్వహించి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిటీసీ కౌన్సిలర్లు లోకేష్, శ్రీలక్ష్మి, ఆర్ఆర్ఎస్ సంస్థ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్, బిల్డింగ్ రూల్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె, పలమనేరు, కుప్పం పట్టణాభివృద్ధి సంస్థ(పికెయం యుడిఏ) పరిధిలోని భవన నిర్మాణ అనుమతులు మాన్యువల్‌గా కాకుండా ఆన్‌లైన్ ద్వారానే ఇవ్వాలని పికెయం యుడిఏ వారు సూచించారు. బుధవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో పికెయం యుడిఏ పరిధిలో గల భవన నిర్మాణ, లే అవుట్ల అనుమతులపై పలమనేరు, కుప్పం, మదనపల్లి రెవిన్యూ డివిజన్ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు.

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా కృష్ణప్ప

విశాలాంధ్ర-మదనపల్లె: సిపిఐ అన్నమయ్య జిల్లా రెండవ మహాసభలు మదనపల్లె పట్టణంలో నిర్వహించిన విషయం తెలిసిందే. అందులో నూతనంగా కౌన్సిల్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో జిల్లా సహాయ కార్యదర్శిగా తోపు కృష్ణప్పను ఎన్నుకున్నారు. మదనపల్లికి చెందిన ఈయన 1993 నుంచి ఏఐఎస్ఎఫ్‌లో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. వామపక్ష భావజాలాన్ని ఇమిడింపు చేసుకుని విద్యార్థుల సమస్యల పైన పడమట మండలాలైన తంబళ్లపల్లి, ములకలచెరువు, బి కొత్తకోట, మదనపల్లి పరిసర ప్రాంతాలలో విద్యార్థి ఉద్యమాలలో మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థి ఉద్యమాలు రాజిలేని పోరాటాలు నిర్వహించారు. తాజాగా జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కృష్ణప్ప మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో తనను జిల్లా కార్యవర్గానికి ఏకగ్రీంగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దాం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని చంద్రమాకులపల్లె గ్రామంలో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపెయిన్ నిర్వహించారు. విద్యార్థులు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని అవగాహన కల్పించారు. "ప్లాస్టిక్‌కు నో - పర్యావరణానికి యెస్", "శుభ్ర గ్రామం - ఆరోగ్య భవిష్యత్తు" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం పెంచారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో చెల్లాచెదురుగా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు, వాలంటీర్లు కలిసి ప్లాస్టిక్ రహిత జీవన విధానాన్ని అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి అరుణ్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు దర్శన్ పాల్గొన్నారు.

పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-రాయచోటి: పట్టణ పారిశుద్ధ్యం పనులపై దృష్టి పెట్టాలని రాయచోటి మున్సిపల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో ఎస్ఎన్ కాలనీలోని సచివాలయం-2ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణాపురంలో ఉండే పారిశుధ్య సమస్యలపై సూపర్వైజర్ నూర్జహాన్, హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్‌లు కమిషనర్‌కు వివరించడం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వెంటనే తగు చర్యలు తీసుకొని పారిశుధ్యంను మెరుగుపరచాలని, ఏఇ, శానిటరీ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచవలసిందిగా ఆదేశించారు.

యాక్టింగ్ వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ యువరాజ్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీకి యాక్టింగ్ వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ యువరాజ్ నియమితులయ్యారు. బుధవారం అధికారిక ఉత్తర్వు జారీ చేసిన తర్వాత విశ్వవిద్యాలయ ఛాన్సలర్ మరియు వ్యవస్థాపకుడు డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి ఈ ప్రకటన చేశారు. విశ్వవిద్యాలయ ప్రో-ఛాన్సలర్ ద్వారకానాథ్ ఈ నియామక ఉత్తర్వును అధికారికంగా ప్రొఫెసర్ యువరాజ్‌కు అందజేశారు. ఛాన్సలర్ మాట్లాడుతూ, యాక్టింగ్ వైస్ ఛాన్సలర్ హోదాలో ప్రొఫెసర్ సి. యువరాజ్ విశ్వవిద్యాలయం వృద్ధి మరియు అభివృద్ధికి అవసరమైన అన్ని విద్యా, పరిపాలనా, ఆర్థిక పాలన మరియు ఇతర వ్యూహాత్మక విషయాలను పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.

కాటమరాజు స్థల పట్టాను రద్దు చేయండి

- గ్రామ ప్రయోజనాల కోసం కాటమరాజు స్థలాన్ని గుడి ఉత్సవానికి కేటాయించండి
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-గాలివీడు: కొన్ని వందల సంవత్సరాలుగా గ్రామ ప్రజలందరూ సంక్రాంతి నాడు కాటమరాజు దగ్గర చిట్ల కుప్ప వేసుకొని పశువులను బెదిరిస్తూ పండగ చేసుకుంటూ వస్తున్నారని ఈ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన వేరే వ్యక్తి పట్టా చేసుకొని చుట్టూ కంచవేశాడని ఈ స్థలానికి సంబంధించి డీకేటి పట్టాను రద్దుచేసి గ్రామ ప్రయోజనాల కోసం కాటమరాజు ఉత్సవానికి ఆ స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తాసిల్దార్ భాగ్యలతకు సూచించారు. నూలువీడు పంచాయతీ నాగూరి వాండ్లపల్లెకు సమీపంలో గత కొన్ని వందల సంవత్సరాలుగా సంక్రాంతి నాడు జరుపుకొని కాటంరాజు ఉత్సవ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన వేరే వ్యక్తి డికెటి పట్టా చేయించుకుని దాని చుట్టూ కంచవేసిన విషయాన్ని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు మేరకు బుధవారం స్థానిక తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ కాటంరాజు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మా ఊరు పుట్టిన నాటి నుంచి ప్రతి ఏడాది సంక్రాంతి పండగ రోజున అంగరంగ వైభవంగా కాటమరాజు ఉత్సవాన్ని జరుపుకుంటున్నామని ఈ స్థలాన్ని ఇదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గ్రామ ప్రజలకు తెలియకుండా డీకేటి పట్టా చేయించుకున్నాడని కలెక్టర్‌కు తెలియజేశారు. డీకేటి పట్టా చేయించుకోవడమే కాకుండా ప్రస్తుతం కాటంరాజు ఉత్సవానికి జరుపుకోవడానికి కూడా అవకాశం లేకుండా చుట్టూ కంచవేశాడని తెలిపారు. మా గ్రామంలో ప్రస్తుతం 300 వరకు పశువులు కలవని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కాటంరాజు స్థలాన్ని ఆక్రమించుకున్న కుటుంబ సభ్యులకు ఎన్ని ఎకరాల వరకు డీకేటి పట్టా ఉన్నది,ఎంతమంది పేర్ల మీద డికెటి ఉన్నది అనే విషయాన్ని పరిశీలించి వెంటనే కాటమరాజు స్థలాన్ని ఆక్రమించుకొన్న డీకేటి పట్టాను రద్దు చేయడానికి తగిన ప్రతిపాదనలు తమకు పంపాలని తాసిల్దార్‌కు తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ గ్రామ ప్రజలందరూ కాటంరాజు ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని ప్రస్తుతం ఆ స్థలాన్ని పట్టా చేయించుకొని అందులోకి ఎవరిని వెళ్లకుండా కంచ వేయడం అన్యాయమని కలెక్టర్ తెలిపారు. గుడి స్థలాలను చెరువు కబ్జాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడ కూడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. కాటమరాజు స్థల వివాదానికి సంబంధించి తమ దృష్టికి వచ్చిందని తాను ఇరుపక్షాలతో మాట్లాడి కాటంరాజు ఉత్సవాన్ని జరుపుకోవడానికి స్థలం ఇవ్వాలని తాను కూడా వారికి తెలియజేసినట్లు తాసిల్దార్ భాగ్యలత కలెక్టర్‌కు విన్నవించారు.

సమస్యలపై తక్షణం స్పందించాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో గ్రామాల్లోని సమస్యలపై సదరు పంచాయతీ కార్యదర్శులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వెంకటరమణయ్య సూచించారు. ఎంపీడీవో బుధవారం పలు గ్రామాల్లో పర్యటించారు. పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించి చెత్త తొలగింపు, మురుగు కాలువలోని వ్యర్థాలను తొలగించాలని అలాగే నీటి ట్యాంకులను శుభ్రపరిచి ప్రజలకు శుద్ధి నీటిని సరఫరా చేయాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి, తక్షణం తొలగించడంతో పాటు డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలే విధానంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తక్షణం స్పందించి పురోగతి వివరాలను మండల పరిషత్తు కార్యాలయంలో నివేదించాలని ఎంపీడీవో ఆదేశించారు.

రహదారుల అభివృద్ధే మా లక్ష్యం: ఛైర్మెన్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో దశల వారీగా రహదారులను అభివృద్ధి చేస్తామని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. ఓబులవారిపల్లి మండలంలోని చిన్న ఓరంపాడు, ఓరంపాడు, కాకర్లవారిపల్లి రవాణా సౌకర్యం కొంకు 7.52 కోట్ల రూపాయలతో నిర్మించిన తారు రోడ్డును బుధవారం ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఇబ్బంది లేకుండా రవాణా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.వైసిపి విమర్శలకు దీటుగా జవాబిస్తూ ముందుకు పోతున్నామన్నారు. సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకువస్తున్నామన్నారు. తెలుగుదేశంపార్టీ యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామన్నారు. తాగునీరు కొరత ఉన్న ప్రాంతాలలో తక్షణం స్పందించి తాగునీరు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, జోగినేని మణి,పొన్నాటి వాసుదేవరెడ్డి, కల్లా చలపతి, సింగమాల విశ్వనాథరెడ్డి, మహేంధర్ రెడ్డి, శరణ్ స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో ప్రజలకు ఆటంకం కలగకుండా చూడండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలో నిత్యం రద్దీగా ఉండే పాత బస్టాండ్ ప్రాంతంలో ప్రజలకు ఆటంకం కలగకుండా చూడాలని 30 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జియావుద్దీన్ అన్నారు. డివిజన్ లోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు సేవ చేయడమే తమ బాధ్యత అని అన్నారు. కడప శాసనసభ్యురాలు , ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు "30 వ డివిజన్ లోని ప్రజల సమస్యల పరిష్కారం "లో భాగంగా బుధవారం పాతబస్టాండ్ సమీపంలో మాన్ హోల్ మీద మూతలను ఏర్పాటు చేయాలనే స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ కి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించాము. అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు రమేష్ బాబు, రాజశేఖర్, ఆరిఫ్ పాల్గొన్నాను.

వెలుగు ఆశ్రమ వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-మదనపల్లె: పట్టణంలోని వెలుగు వృద్ధాశ్రమంలోని ఓ వృద్ధ మహిళ బుధవారం బ్రెయిన్ స్ట్రోకుతో మరణించింది. వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మా వృద్ధాశ్రమానికి చెందిన షేక్ షకినాబీ (75)కి బ్రెయిన్ స్ట్రోకు రావడంతో చికిత్స అందించినా పరిస్థితి విషమించడంతో మృతి చెందిందన్నారు. ఉదయ్ మోహన్ రెడ్డితో పాటు కన్వీనర్ భాగ్యలక్ష్మి, సోషల్ వర్కర్ గీత, వృద్ధులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతదేహాన్ని కుమారుడు ఇమామ్‌కు అప్పగించారు.

మిట్స్‌లో స్టూడెంట్ చాప్టర్ కార్యక్రమం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలో గల మిట్స్ కళాశాలకు ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ వారు స్టూడెంట్ చాప్టర్ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ ఈశ్వర్‌రెడ్డి, సెక్రటరీ, ఐఎస్‌టిఈ, ఆంధ్రప్రదేశ్, డాక్టర్ పొట్లూరి రవీంద్ర బాబు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్, ఐఎస్‌టిఈ-ఆంధ్రప్రదేశ్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఇది విద్యార్థులలో వృత్తిపరమైన, సాంకేతిక వృద్ధిని పెంపొందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు. సాంకేతిక విద్య ప్రాముఖ్యతను, తరువాత తరం ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐఎస్‌టిఈ పాత్ర స్ఫూర్తిదాయకమని, విద్యార్థులకు వారి జ్ఞానం, నైపుణ్యాలు, నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ మాట్లాడుతూ ఐఎస్‌టిఈ సభ్యులుకు జర్నల్‌లు, ప్రచురణలు, ప్రత్యేకమైన వెబ్‌నార్లతో సహా విద్యార్థులకు సాంకేతికత, ఇంజనీరింగ్ విద్య రంగంలో నిపుణులు, పరిశోధకుల అనుభవాల నుండి నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తాయి అని అన్నారు. కావున విద్యార్థులు ఐఎస్‌టిఈ సభ్యత్వం ను పొందాలని, ప్రతి ఒక్క ఇంజనీరింగ్ విద్యార్థికి ఇది ఎంతో అవసరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డాక్టర్ దివ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ వ్యాఖ్యలు

- కాంగ్రెస్ ఇన్‌చార్జి ధ్రువ

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి జగన్ చేసిన వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని కాంగ్రెస్ ఇన్‌చార్జి ధ్రువకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, మాణిక్ ఠాగూర్ గురించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాహుల్ గాంధీకి ఎవరితోనూ హాట్‌లైన్‌లో ఉండాల్సిన అవసరం లేదు.ఆయన ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న వ్యక్తి. ఓట్ల చోరిపై రాహుల్ గాంధీ దేశం లో ఒక యుద్ధమే చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా ఓట్ల చోరి జరిగింధని మిరు నమ్మితే మీ కార్యకర్తలు,నాయకులతో ఢిల్లీలో పోరాటం చేయండి.ఆ పోరాటానికి మా నాయకుడు రాహుల్ గాంధీ మద్దతు ఇవ్వకపోతే అప్పుడూ మాట్లాడాలి. మా కాంగ్రెస్ పార్టీ ఐసిసి ప్రధాన కార్యదర్శి,ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇం చార్జి మాణికం ఠాగూర్ మీధ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడిన తీరు అసలు బాగులేదు. వాడు వీడు అంటున్నారు.మాణికం ఠాగూర్ పార్ల మెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ తరుపున లోక్ సభ విప్. రాజకీయాల్లో జగన్ మోహన్ రెడ్డి 5సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా, 5సం వత్సరాలు అధికార పక్షంలో ముఖ్య మంత్రిగా మా రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు ఎం పీగా, ఒక పార్టీ ఆదినాయకుడుగా ఉన్నారు. మీరు హుందాతనంగా మాట్లాడాలి కానీ ఇటువంటీ వ్యాఖ్యలు చేయడం మీకు తగధు. మాణిక్యంఠాగూర్‌కు జగన్ మోహనరెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పించా ప్రాజెక్టు ఎగువ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-సుండుపల్లె: పించా ప్రాజెక్ట్ దిగు వ ప్రాంతంలో ఎవరైనా ఈత కొట్టే వాళ్ళు, మోటార్ ఉన్న వాళ్ల, ఆవులు, గేదేలు, గొర్రెలు, మేకలు మేపేవారు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. ఎప్పుడైనా ప్రాజెక్టు గేట్లు ఎత్తితే ప్రభావితం అయ్యే దిగువ గ్రామాలు ముడుంపాడు పేట, నగిరి, కురవ పల్లి, తోగురుపల్లి, కమతంవారిపల్లి, పెదినేని కాలువ, హరిజనవాడ, రాగిమానుబిడికి, చిన్న బిడ్డికి, పెద్దబిడికి, రావిపల్లి, రాయవరం, రెడ్డి వారి పల్లె, బాలాజీ బిడికి, గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎఈఈ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ బి నాగేంద్ర నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసులు తెలిపి ఉన్నారు.

గుంతల రోడ్లతో నరకం అనుభవిస్తున్న ప్రయాణికులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండల పరిధి లోని జూనియర్ సివిల్ కోర్టు సమీపం నుంచి కొత్త రైల్వేగేటు వరకు అక్కడ నుంచి పాత రైల్వేగేటు వరకు రైల్వే పరిధిలోని ప్రధాన రోడ్డు దెబ్బతిని గుంతలు ఏర్పడి పాదచారులు, వృద్ధులు, వికలాంగులు,సైకిల్ మీద వెళ్లే వారు, ద్విచక్రవాహన దారులు, ఆటో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కె బుడుగుంటపల్లి గ్రామపం చాయతీ పరిధిలో ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల, ఎస్సీ, బిసి సంక్షేమ వసతి గృహాలు అన్ని ఉన్నా యి. మరీ వర్షాకాలంలో నరకం అనుభ విస్తున్నారు. చినుకు పడితే చాలు చిత్తడవు తుంది. ఇందుకు రహదారిలో నిలబడి ఉన్న వర్షపు నీరే నిదర్శనం.ఈ రహదారి ఏరి యాలో 5 గ్రామపంచాయతీలు కె బుడు గుంటపల్లి, ఉల్లగట్టుపోడు, విపిఆర్ ఖండ్రి క, సూరపురాజుపల్లి, గంగరాజుపోడు తది తర పంచాయితీలలోని సుమారు 100 గ్రామాల, ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల ప్రజలు ప్రయాణం చేస్తున్నారు.వర్షా కాలంలో రహ దారిలో ఎక్కడ గుంత ఉందో ఎక్కడ లేదో తెలియక వాహన దారులు గుంతల్లో పడి ఇబ్బందులు పడుతున్నారు.అనేక మార్లు పత్రికల్లో వచ్చినా కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ పట్టించుకోలేదు. రోజు వందలాది వాహనాలు తిరుగుతుం టాయి. కోడూరు నుండి రైల్వేకి కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నా రహదారి గురించి పట్టించుకోలేదు. వర్షా కాలం వస్తే వర్షపు నీటితో, బురద నీటితో, ఎండాకాలం వచ్చిందంటే దుమ్ముధూళితో ప్రజలు తీవ్రఇ బ్బందులు పడుతున్నారు. ఈ రహదారికి మరమ్మతులు చేపట్టడంలో ప్రజాప్రతినిధు లు ఘోరంగా విఫలమయ్యారు.

వాల్మీకిపురం సిఐగా రాఘవరెడ్డి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: వాల్మీ కిపురం సిఐగా రాఘవ రెడ్డి బుధవారం పదవీ బాధ్య తలు స్వీకరించా రు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ ప్రసాద్‌బాబు అన్నమయ్య జిల్లా మ న్నూరుకు బదిలీపై వెళ్లారు. జిల్లా కేంద్ర మైన రాయచోటిలో ఆర్ఎస్ఐఎఫ్ సీఐగా పనిచేస్తున్న రాఘవరెడ్డి వాల్మీకిపురానికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంత రం సీఐ మాట్లాడుతూ నేరాల నియంత్ర ణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజలు న్యాయం కోసం నిర్భయంగా తమ వద్దకు రావచ్చు నని తెలిపారు. అనుమానితులు, అసాంఘీక కార్యకలాపాలు జరిగితే సంబం ధిత విషయాలను తమకు తెలియజేయా లని, అలాంటి వారి విషయాలను గోప్యం గా పెడితామన్నారు. అలాగే ట్రాఫిక్ సమ స్యలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

స్వామి నివాసం గృహ సమీపంలో రోడ్డుపై మురికి నీరు

- ఈ వీధికి మంచినీరు పైపులైన్, కొరత
- ఆరు నెలలుగా ప్రజలు అవస్థలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం కేంద్ర పరిధిలోని వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నివాసగృహం సమీపంలోని రోడ్లపై మురికి నీరు ఉండడంతా యాత్రికులకు ఇ బ్బందిగా పడుతున్నారు అదేవిధంగా గ్రామం లో చిన్నారులు పక్కనే అంగన్వాడి సెంటర్ ఉండడంతో పిల్లలు కూడా అవస్థలు తప్పడం లేదు వృద్ధులకు వికలాంగులకు బయటికి రావాలన్నా కొంత ఇబ్బంది పడుతున్నారు పలుమార్లు పంచాయతీరాజ్ శాఖ అధికారు లకు తెలియజేసిన డ్రైనేజ్ కాలువ లేకపో వడంతోనే మురికి నీరు రోడ్లపై ఉన్నాయని చెప్పున్నారని అదేవిధంగా గత ఆరు నెల నుండి ఈ వీధికి మంచినీరు పైపులైన్ లేక అవస్థలు పడుతున్నారు. అధికారులు దృష్టి కి తీసుకెళ్లడంతో అధికారులు ఆ కాలనీలో నూతనంగా పైపులైన్ నుఏర్పాటు చేయాలం టే రోడ్లపైకి గ్రామస్తులు సహకరించాలని ఇంటి ముందు తాతలు తొలగిస్తే నూతనంగా పైపులైన్ ఏర్పాటుకు అధికారులు పైప్ లైన్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని గ్రామస్తులు సహకారంతో ముందుకు పోయే ందుకు సిద్ధంగా ఉన్నామన్నారు గ్రామస్తులు సహకరించి నూతనంగా పైపులైను ఏర్పాట్లు చేసుకోవాలని పలుమార్లు రాజకీయ నేతలు కూడా పలు సూచనలు నివాసులకు సూచ నలు కూడా ఇవ్వడం జరిగిందని వారు సూచనలు పాటించకపోవడం నీటి అవస్థలు తప్పడం లేదని అటు నేతలు అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా గ్రామల అభి వృద్ధి కోసం సహకరించాలని పలుగురు ఆ కాలనీవాసులు కోరుతున్నారు.అదేవిధంగా మురికి నీరు రోడ్లపై కి రాకుండా చూడాలని దీనివల్ల పిల్లలకు జ్వరాలు సోకే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు డ్రైనేజ్ కాలవలను ఏర్పాట్లు మండలంలో అన్ని గ్రామాలలో ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు డ్రైనేజ్ తో గ్రామాలే అభివృద్ధి చెందుతాయని ప్రతి గ్రామంలో రోడ్లపై మురికి నీరు వస్తున్నాయని ప్రజలకు ఇబ్బం ది లేకుండా ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

గృహప్రవేశంలో జిల్లా పరిషత్ చైర్మన్, ముత్యాల రామ గోవిందరెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం లోని పరిధిలోనే నంది పల్లె గ్రామంలో నూత నంగా గృహాన్ని ఏర్పాటు చేసిన బి మఠం మండలం సోమిరెడ్డి పల్లె ఎంపిటిసి సభ్యులు, యల్లటూరి ఈశ్వర్ రెడ్డి నూతన గృహ ప్రవేశానికి హాజరైన బ్రహ్మంగారిమఠం జడ్పిటి సి సభ్యులు, మరియు జిల్లా పరిషత్, చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి హాజరయ్యారు వీరితోపాటు పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తు హాజరయ్యారు ఈ సందర్భంగా తేయటి విందులో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ విందును స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ మిత్రుడుగా తన బంధువుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవకునిగా ఈశ్వర్ రెడ్డి పార్టీలో ఉంటూ పార్టీ సేవ చేస్తున్నారని వారికి తాను ఎప్పుడు అండదండలు ఉంటాయని వారు తెలిపారు వీరి వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పం చులు ఎంపిటిసి సభ్యులు, స్థానిక విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కొండ వెంకటరా మిరెడ్డి, చిన్న ఓబుల రెడ్డి, శివారెడ్డి, రమణారె డ్డిలో, యల్లటూరు మహేశ్వర్ రెడ్డి,, బంధుమి త్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: జమ్మలమడుగు మండలం స్వగ్రామం దేవగుడిలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి బుధవారం ముఖ్యమ ంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కు లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరో గ్య పరిరక్షణకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని గుర్తు చేశారు.

బద్వేల్‌ను అన్నమయ్య జిల్లాలో మార్చాలనే ఆలోచనను విరమించుకోవాలి

విశాలాంధ్ర-బద్వేలు: నియోజవర్గాలను అభి వృద్ధి చేయడం మాని అక్కడ కలుపుతాం ఇక్కడ కలుపుతాం అని ప్రజలను కన్ఫ్యూజన్ చేయడం కూటమి ప్రభుత్వానికి తగదని ప్రజా సంఘాల నాయకులు కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. బుధవారం నాడు పట్టణం లోని అంబేద్కర్ విగ్రహ దగ్గర డిహెచ్‌పిఎస్ జి ల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగె వెంకటరమణ, పార్క్ రాష్ట్ర అధికార ప్రతినిధి పిచ్చయ్య, దళిత సీనియర్ నాయకులు కేశవయ్య, మాల మహా సేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి మాట్లాడు తూ బద్వేల్ నియోజకవర్గం అన్నమయ్య జిల్లా లో కలిపి ఆలోచనను ప్రభుత్వం విరమించుకో కపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, బద్వేల్ నియోజకవర్గం చైతన్యవంతమైందని ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని, నియోజకవర్గంలో అభివృద్ధి కోసం కార్యా చరణ చేయాలి తప్ప ప్రజలను కన్ఫ్యూజన్ చేసే ఆలోచన మంచి పద్ధతి కాదని, నియో జవర్గంలో పనులు లేక అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని దీని అభివృద్ధికి కార్యాచరణ చేయాలి తప్ప నియోజకవర్గాన్ని మారుస్తాము అని అనడం కూటమి ప్రభుత్వానికి తగదని వారన్నారు. నియోజవర్గాన్ని మార్చి ఆలోచన ను ఆపుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు శికామణి, దళిత నాయకులు ఓ ఎస్పీ ప్రసాద్, ఎన్ ప్రసాద్ బండి జకరయ్య నడిపయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలో ఉచిత ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-బద్వేలు: విద్యా హక్కు చట్టం 2009 అనుసరించి సెక్షన్ 12(1) సి ప్రకారం అన్ని ప్రైవేట్ అన్ ఎఈడెడ్ పాఠశాలలో ఉచిత విద్య ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు ఒకటవ తరగతిలో మిగిలిన 25% సీట్ల భర్తీ కోసం అర్హత కలిగిన వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని బద్వేలు గోపవరం మండల విద్యాశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న పిల్లలు హెచ్ఐవి బాధ్యత పిల్లలు దివ్యాంగులు ఎస్సీ ఎస్టీ పిల్లలు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మైనార్టీ ఓసి, బిసి పిల్లలు సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో ఒక లక్ష ఇరవై వేలు పట్టణ ప్రాంతాల్లో 1,44,000 ఆదాయం కలిగిన వారు ఆగస్టు 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రిసెప్షన్ వేడుకలో రాజకీయ ప్రముఖులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ఎర్రగుంట్ల రోడ్డు పెన్నా నది ఒడ్డున గల ఎక్సిక్యూటివ్ హెల్త్ క్లబ్ ప్రాంగణంలో బుధవారం ఆదిబోయిన వారి వివాహ రిసెప్షన్ వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. స్థానిక నడిపూరుకు చెందిన వేణుగోపాల్ (గోపి) కుమారుడు హర్షకిరణ్ వివాహం ఆదివా రం ఘనంగా జరిగింది. వేడుకలో భాగంగా జరిగిన రిసెప్షన్ కార్యక్రమంలో కమలాపు రం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, జమ్మల మడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి, యువ నాయకులు లక్ష్మిరెడ్డితో పాటు ఎర్ర గుంట్ల ప్రాంత వ్యాపార, వాణిజ్యవేతలు, పుర ప్రముఖులు, రాజకీయ నేతలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులైన హర్ష కిరణ్, ఈషశ్రీ దంపతులను ఆశీర్వ దించారు. గోపి భూస్వామి, సీనియర్ రాజ కీయ నాయకులుగా ఈ ప్రాంత వాసులకు తలలో నాలుకలా సుపరిచితులు. ఈ కార ణంగానే రిసెప్షన్ వేడుకకు పెద్ద సంఖ్యలో హాజరై విందు భోజనం ఆరగించారు.

వరకట్న కేసులో ముద్దాయికి జైలుశిక్ష

- రాజంపేట 3 వ ఏడిజె కోర్టు తీర్పు వెలువరింపు

విశాలాంధ్ర-నందలూరు: వరకట్న మరణం కేసులో ముద్దాయి పామూరు సాయి వర్ధన్‌కు రాజంపేట మూడవ ఏడిజె కోర్టు 10సంవత్సరముల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ నందలూరు టౌను బ్రాహ్మణ వీధికి చెందిన పామూరి సాయి వర్ధన్ అతను తన భార్య అయిన పామూరి లక్ష్మీ ప్రసన్న (22సం,, లు) ను అదనపు కట్నం కోసం వేధించడంతో భర్త వేధింపులు తాళలేక 2023వ సంవత్సరం మార్చి నెల 29వ తేదీన తన చున్నీతో ఉరి వేసుకుని చనిపోయినట్లు, మృతురాలి తండ్రి రావూరు కనకరత్న ఆచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అప్పటి నందలూరు ఏఎస్ఐ జె.వి. సుబ్బరాయుడు సి ఆర్ నెంబర్ 79/2023, యు/ సెక్షన్ 304(బి) ఐ పి సి ప్రకారం కేసు నమోదు చేశారన్నారు. అప్పటి రాజంపేట డిఎస్పీ, జి.శివ భాస్కర్ రెడ్డి , మరో డిఎస్పి వి. ఎస్.కె. చైతన్య సాక్ష్యలను విచారించి, సాక్షాదారాలను సేకరించి, దర్యాప్తు చేసి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించడం జరిగిందని అన్నారు. సదరు నివేదిక ప్రకారం రాజంపేట 3వ ఏ.డి.జె కోర్టు విచారణ జరిపి సదరు ముద్దాయికి శిక్ష విధించడం జరిగిందని అన్నారు.

బ్రహ్మంగారిశాశ్వత కళ్యాణ మహోత్సవానికి విరాళాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పు ణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆల యంలో ప్రాంగణాలలో శుద్ధ ద్వాదశి రోజున శాశ్వత మాస కల్యాణ మహోత్సవానికి రం గారెడ్డి జిల్లా చేవెళ్ల గ్రామ వాస్తవ్యులు వీర బ్రహ్మేంద్ర స్వాములవారి భక్తులు అయిన, దయానంద్ ఆచారి, రఘువీరారెడ్డి మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి, గో విందమాంబ, సమేత కల్యాణ మహోత్సవా నికి చైత్రశుద్ధ ద్వాదశి కళ్యాణ మహోత్సవా నికి విరాళాలను, 1,12,116,00 రూపాయ లను ఆలయంసిబ్బందికి అందజేశారుతో వా రికి ఆలయ మర్యాదలతో ప్రత్యేకంగా బ్రహ్మంగారి దర్శనాన్ని ఆలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ, పర్యవేక్షణలో దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా దర్శనాన్ని ఏర్పాటు చేసి వారికి బ్రహ్మంగారి తీర్థప్రసాదాలను అందజేశారు పూలమాలతో సేవలతో ఆలయ ప్రధాన , బెస్త వారి పేట అర్చకులు తో పాటు, దివంగత మఠాధిపతులు కుమారుడు వీరంభట్లయ్య సాలువ పూలమాలలతో సత్కరించి ఈ సందర్భంగా బ్రహ్మంగారి కాలజ్ఞానం జీవిత చరిత్రను వారికి తెలియజేశారు అనంతరం స్వామివారి చిత్రపటానికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరినంటూ ఎర్రచందనం స్మగ్లింగ్

- మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడుగా చలామణి - టిడిపి నాయకులు ఆటో బాబు

విశాలాంధ్ర-చెన్నూరు: నేను సాక్షి విలేకరిని అని చెప్పుకుంటూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వెంట తిరుగుతూ, ఆయన ముఖ్య అనుచరుడి అని చెప్పుకుంటూ ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడిన చెన్నూరు లోని బుడ్డా పల్లి గ్రామానికి చెందిన మిట్ట మాధవరెడ్డి నేను నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి ఉన్నాడని టిడిపి నాయకులు ఆటో బాబు తెలిపారు. బుధవారం చెన్నూరులో నీ టిడిపి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాధవ రెడ్డి అనే వ్యక్తి సోషల్ మీడియాలో కొన్ని గ్రూపులు క్రియేట్ చేసుకుని అందులో డబ్బులున్న నాయకులను డబ్బులు ఉన్న ధనికులను టార్గెట్ చేసుకొని భయపడిస్తూ ఉంటాడని తెలిపారు. డబ్బులు డిమాండ్

చేస్తాడని ఇవ్వకుండా ఉంటే సోషల్ మీడియాలో పోస్ట్ పెడుతూ ఉండేవాడని పేర్కొన్నారు. మంగళవారం అటవీ శాఖ అధికారులు వివరాల మేరకు స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డాడని ఇతను నేర చరిత్ర కలిగినవాడని, ఎప్పుడు క్రిమినల్ ఆలోచనలే తప్ప మరే ఇతర ఆలోచన లేదని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు నాకు బాగా తెలుసు వారు నేను ఎలా చెబితే అలా వింటారు అని చెబుతూ బయట ప్రాంతాలలో సెటిల్మెంట్లకు వెళ్లి దౌర్జన్యాలు చేస్తూ ఉండేవాడని, కమలాపురం నియోజకవర్గ పరిధిలో చాలామందికి మోసం చేశాడని వారు తెలిపారు. అలాంటివాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో ఉండి మాజీ ఎమ్మెల్యే వెంట తిరుగుతూ, నేను సాక్షి విలేకరిని అని చెప్పుకుంటూ మోసాలకు పాల్పడుతున్నాడని ధ్వజమెత్తారు. ఇవే కాకుండా అతను చేసిన మోసాలు ఇంకా ఎన్నో ఉన్నాయని, ఏది ఏమైనా అతనికి శిక్ష పడడం ఖాయమని ఒక్కొక్కటిగా అతని పాపాలు పండుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు కల్లూరు ఓబుల్ రెడ్డి, పాలగిరి రమణారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి (టైగర్ బ్రదర్స్) తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు.. వ్యక్తిత్వం పెంచుకోవాలి

- సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్
- కేఎస్ఆర్ఎం కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రామ్ 2కె25

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: విద్యార్థులు విద్యతోపాటు.. వ్యక్తిత్వం పెంపొందించుకోవాలని సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రాం 2కె25 నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను గమనించాలని తెలిపారు. నీతి, న్యాయం, నిరంతర అభ్యాసం గురించి వివరించారు. కెఎస్ఆర్ఎం కళాశాల ఎండి డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తగా చర్య విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ నాగేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలగాలని పేర్కొన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి సుభాష్ యాదవ్, అదనపు వైద్య ఆరోగ్య అధికారి రవిబాబు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో మానసిక, శారీరక ఆరోగ్యం ముఖ్యమని తెలిపారు. కళాశాల యాజమాన్యం అతిధులను ఘనంగా సన్మానించారు. నిర్వాహక కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వన్ స్టాప్ సఖి సెంటర్ కోఆర్డినేటర్ అశ్విని, మహిళా రక్షణ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. రాధ, కల్చరల్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.వీర శంకర్ పాల్గొన్నారు.

రేపు అమర సైనికులకు ఘన నివాళి

విశాలాంధ్ర-కడప: ఈనెల 15వ తేదీన ఉదయం 7:30 గంటలకు ఎర్రముక్కపల్లి లోని అమర్ జవాన్ సర్కిల్ నందు మాజీ సైనికులు, వీరనారీమణులు పాల్గొని యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులకు నివాళులు అర్పించడం జరుగునని జెడ్ ఎస్డబ్ల్యూఓ భక్తవత్సలరెడ్డి, జిల్లా ప్రెసిడెంట్ రమణయ్య, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బివి గోపాల్ రెడ్డి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. జెడ్ఎస్డబ్ల్యూఓ కార్యాలయం నందు జండా వందన కార్యక్రమం జరుగును కావున జిల్లాలో ఉండే మాజీ సైనికులు వీరనారిమణులు మరియు సెలవులపై వచ్చినటువంటి సర్వింగ్ సైనికులు వేడుకలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికల కౌంటింగ్ ఆగస్టు 14న నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం కడప రిమ్స్ సమీపంలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,జెడ్పీ సీఈవో రిటర్నింగ్ అధికారి ఓబులమ్మ, ఏఆర్ఓలు రంగస్వామి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత విద్యార్థులుగా ఎదగాలి



విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రంలోని ఆరిజన్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థ యంకే ఆర్ జూనియర్ కళాశాలలో ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు మడకద్రవ్యాల రహిత విద్యార్థులుగా ఎదగాలని చూసించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్‌కు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. బాగా చదివి ఉన్నతమైన స్థానాల్లో నిలవాలన్నారు.

రావులపల్లి సచివాలయం రైతులకు యూరియా ఇవ్వరా!

- పంచాయతీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి

విశాలాంధ్ర-ఖాజీపేట: మండల పరిధిలోని రావులపల్లె సచివాలయం పరిధిలో ఇంతవరకు ఒక్క యూరియా బస్తా కూడా రైతులకు ఇవ్వలేదని రావులపల్లి సచివాలయం పరిధిలోని రైతులకు అధికారులు యూరియా ఇవ్వరా అంటూ రావులపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి ప్రశ్నించారు. బుధవారం రైతులతో కలసి సచివాలయం వెళ్లి అక్కడ నిదులు నిర్వహిస్తున్న సచివాలయం ఏవో సురేంద్రబాబు వివరణ కోరగా మాకు సచివాలయంకు మండల వ్యవసాయ అధికారి ఏవో ఐడి ప్రూఫ్ ను ఇవ్వనందున యూరియాను ఆన్లైన్ చేయడం లేదని వివరించారు అదేవిధంగా గ్రామంలోని రైతులు మండల ఏవో కార్యాలయం దగ్గరికి మూడు నాలుగు దపాలు వెళ్లిన అగ్రికల్చర్ అధికారి అందుబాటులో లేకపోగా చరవాణి ద్వారా సంప్రదించగా సచివాలయంలో పనిచేస్తున్నటువంటి సురేంద్రబాబు మాకు ఎటువంటి ఎవిడెన్స్ ఇవ్వలేదు. జాయిన్ అయినట్టుగా కూడా తెలియదు అన్నారు. ఇరువురు అధికారులు వారి వాదనలు చెప్తున్నారు తప్ప రైతు గోడు పట్టించుకునే వాళ్ళు లేరు రావులపల్లె సచివాలయం రావులపల్లి దుంపలగట్టు రెండు పంచాయతీలకు కలదు రెండు పంచాయితీల మీద రెండు వేల ఎకరాలు వరి సాగులో వస్తుంది. రావులపల్లె లోపల చెరువు ఆయకట్ట మరియు కేసీ కెనాల్ ఆయకట్టుకు సంబంధించిన భూములు ఇప్పటివరకు రైతులు నారుమడులు వేశారు ఒక్క బస్తా కూడా యూరియా ఇవ్వలేదు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అహోర్నిశలు రైతుల కోసం పాటుపడుతుంటే ఇటువంటి ఆఫీసర్ల వల్ల చెడ్డ పేరు రావడం జరుగుతుందని పై అధికారులు తక్షణమే స్పందించి వారిపైన కఠిన చర్యలు తీసుకుని రావులపల్లె సచివాలయానికి యూరియాను తగినంత ఇప్పించవలసినదిగా రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి తో పాటు లేవాకు నాగ ముని రెడ్డి, తవ్వ శివశంకర్ రెడ్డి, లేవాకు నిత్యానంద రెడ్డి, హరినాథ్‌రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

రాజంపేట ఎంపీపీ వైసీపీదే..

- మండల అధ్యక్షురాలుగా ఆరేళ్ల రమణమ్మ

విశాలాంధ్ర-రాజంపేట: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభంజనం సృష్టించి 164 సీట్లు వచ్చినప్పటికీ రాష్ట్ర రాజకీయాలనే శాసించే రాజంపేట నియోజకవర్గ కేంద్రమైన మండల ఎంపీపీ స్థానాన్ని వైసిపి కైవసం చేసుకుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని తెలియజేస్తున్నప్పటికీ ప్రజల్లో మాత్రం కూటమి ప్రభుత్వం పట్ల సానుభూతి తగ్గుతోందనే అంచనాలు వేయాల్సి వస్తుందని చెప్పడంలో సందేహం లేదు. ప్రధానంగా రాజంపేట మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 14 వైసిపి గతంలో కైవసం చేసుకోగా రెండు మాత్రమే టిడిపి వశం చేసుకున్న విషయం తెలిసిందే. ఇటీవల ఎంపీపీగా ఉన్నటువంటి వెంకటనారాయణ

మృతి చెందాడు. ఆ స్థానానికి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో ఎంపీపీ స్థానానికి కూచవారి పల్లి-2 ఆరేళ్ల రమణమ్మను ఎంపిక చేశారు. వీరి ఎంపికను ఉప మండల అధ్యక్షులుగా ఉన్నటువంటి ఆకేపాటి రంగారెడ్డి, ఎంపీటీసీ మధుసూదన శర్మ ప్రతిపాదించి మద్దతు తెలిపారు. దీంతో ఎంపీపీ స్థానం కూడా వైసిపి దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించారని కేసు నమోదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకొని ఎర్రగుంట్ల మీదుగా తరలిస్తున్న సమయంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు వాహనాలను అడ్డుకొని ఎంపీని కిందికి దించి నిడిజువ్వి గ్రామానికి తోడుకొని వెళ్లడమే కాకుండా అక్కడి నుండి ఎర్రగుంట్ల వరకు ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డుపై బైఠాయించిన ఘటనకు సంబంధించి విచారణ జరుపుతున్నట్లు జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరు తెలిపారు. బుధవారం డి.ఎస్.పి స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై కేసు నమోదు చేయడం జరిగిందని, సుధీర్‌ను అదుపులోకి తీసుకొని ఇక్కడ విచారణ జరుపుతున్నామని వెంకటేశ్వర్లు వివరించారు.

కడప పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాజకీయ కక్షలో భాగంలో అక్రమంగా అరెస్ట్ అయినా రాజాపేట పార్లమెంట్ సభ్యుడు పి. మిధున్ రెడ్డి త్వరగా విడుదల కావాలని కడప పెద్ద దర్గాలో ప్రత్యేక పార్థనలు నిర్వహించిన గల్ఫ్ ఎన్ఆర్ఐలు భారతదేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గాలో) లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ కన్వీనర్ ఆధ్వర్యంలో ప్రజా నాయకులు రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిధున్‌రెడ్డి జైలు నుండి త్వరగా విడుదల కావాలని ప్రత్యేక పార్థనలూ నిర్వహించారు. ఈ సందర్భంగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ మాట్లాడుతూ మృదుస్వభావి ప్రజా నాయకులు సామాన్య కార్యకర్తను కూడా ఎంతో అభిమానంతో పలకరించే మంచి మనసున్న మా రాజు రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిధున్ రెడ్డిని కేవలం రాజకీయ కక్షతో అక్రమ అరెస్ట్ చేయడం దారుణం భారత దేశం అంత డా అంబేద్కర్ రాజ్యాంగం ఉంటే రాష్ట్రంలో మాత్రము లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఎద్దేవా చేశారు.కువైట్ కమిటీ సభ్యులు షేక్ గఫార్, ఎన్. సుబ్బారెడ్డి, సి.అమర్నాధ్ రెడ్డి

మాట్లాడుతూ మిధున్ రెడ్డికి గల్ఫ్ ప్రవాసాంధ్రులు అంటే ప్రత్యేక అభిమానం అని 2014 నుంచి 2019 వరకు ఎవరైనా దురదృష్టం కొద్దీ మరణించిన అనారోగ్యాన్ని గురై నడవ లేని స్థితులో ఉన్న వారికి కుల మతాలకు అతీతంగా ఉచితంగా అంబులెన్స్ ఏర్పాటు చేసిన మహోన్నత నాయకుడు మిధున్ అని తెలిపారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, ప్రధాన అధికార ప్రతినిధి షేక్ గ్ గౌస్ బాషా (చాకోలెట్) కార్పరేటర్లు షేక్. షంషీర్, షేక్ జిలాన్ (డిష్ జిలాన్) ఎన్ఆర్ఐలు జి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, షేక్ గయాజ్, బాబు భై, నాసర్, రాజాసాబ్, పీర్‌బాషా, ఫారూఖ్, అహమద్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మాపై నమ్మకం ఉంచి అప్పజెప్పిన పదవికి న్యాయం చేస్తాం

- ఛైర్మెన్ పగడాల వరలక్ష్మి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మాపై నమ్మకం ఉంచి అప్పజెప్పిన పదవికి న్యాయం చేస్తామని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి పేర్కొన్నారు. కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ఛైర్మెన్ ఛాంబర్లో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ పగడాల వరలక్ష్మి,భర్త చంద్రశేఖర్ మాట్లాడుతూ మా కుటుంబానికి అపారమైన గౌరవం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్‌కు, విద్యాశాఖ, ఐటి కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ కు, ఎమ్మెల్సీ గిడుగు హరిప్రసాద్ కు, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్‌కు, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి కి, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర కు, జనసేన పార్టీ నాయకులకు, కూటమి నాయకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి అబిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం అంతా కలిసి సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదిష్టానం ఆదేశాల మేరకు కట్టుబడి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ లక్ష్మికాంతబాబు, సూపర్ వైజర్‌లు, డిఇఓ కమతం భారతి తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ కమిటి సెక్రటరీ, సూపర్ వైజర్‌లు, డిఇఓ తదితరులు ఛైర్మెన్ కు ఆహ్వానం పలికీ పూలబొకి అందజేసి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.

యానాది కుటుంబాలపై పెత్తందారులు దౌర్జన్యాలు నశించాలి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి

విశాలాంధ్ర-మదనపల్లె: రామ సముద్రం మండలం అరికల రెవెన్యూ పంచాయతీ గౌనివారి పల్లిలో యానాదులపై నారాయణరెడ్డి తన తమ్ముళ్ళు చేస్తున్న దౌర్జన్యాన్నికి వ్యతిరేకంగా సిపిఐ నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించి పరిశీలించి, రామసముద్రం ఎం అర్ ఓ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే మురళి మాట్లాడుతూ,గౌనివారిపల్లి లో సర్వేనెంబర్ 29లో 2.60 సెంట్లు ప్రభుత్వ భూమి గుట్ట పరంబోకు వుంది. అందులో 2005 సంవత్సరంలో అక్కడే నివసిస్తున్న యానాదు కుటుంబాలకు ఏడు కుటుంబాలకు ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేస్తూ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. గౌనివారి పల్లి గ్రామానికి దగ్గర్లో ఉన్న అటవీ ప్రాంతంలో పదిమంది యానాది కుటుంబాలు అక్కడక్కడ గుడిసెలు నిర్మించుకొని అటవీ సంపదపైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. పెత్తందారుడైన నారాయణరెడ్డి తన వర్గీయులు 100 మందిని తీసుకొచ్చి,యానాది కుటుంబాల పైన దాడులు చేస్తూ మహిళలను అసభ్యకరంగా తిడుతూ, యానాది కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. యానాదులపై దౌర్జన్యాలకు దిగుతున్న నారాయణరెడ్డి పైన ఎస్సి,ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గౌనివారిపల్లి యానాదులు కు సిపిఐ అండగా ఉంటుందని మురళి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బి మోహన్ రెడ్డి,రామమూర్తి,వేణు,శ్రీకాంత్, రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో కుక్కల బెడద..సుప్రీంకోర్టు ఆదేశాలు భేఖాతారు

విశాలాంధ్ర - పీలేరు : పీలేరులో కుక్కల బెడద ఉన్న కూడా సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసనా కూడా పీలేరు పంచాయతీ అధికారులు భేఖాతారు చేస్తున్నారు.పీలేరు పట్టణం లోకుక్కల బెడదా ఎక్కువ ఉండడంతోపంచాయతీ కార్యాలయంలో అనేక ఫిర్యాదులు చేశారు. స్వయంగా పీలేరు పంచాయతీ కార్యదర్శి కీ కూడా తెలిపిన ఫలితంశున్యం.ప్రత్యేకంగాసుప్రీం కోర్టు ఆదేశాలువీలైనంత త్వరగా డాగ్ షెల్టర్లు ఏర్పాటు చేసి వాటిని తరలించాలని సూచించింది. ఏదైనా సంస్థ లేదా వ్యక్తులు వీధి శునకాలను తీసుకెళ్లకుండా అడ్డుకుంటే తదుపరి చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.వీధుల నుంచి శునకాలను వెంటనే తీసుకెళ్లడం ప్రారంభించాలని సూచించింది.అయితే ఈ ప్రక్రియ ఎలా నిర్వహించాలో? అధికారులు నిర్ణయించుకోవచ్చని సూచించింది.వాటిని తిరిగి వీధులు, కాలనీలలో విడుదల చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.వీధి శునకాలను తీసుకెళ్లకుండా ఎవరైనా అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. శిశువులు, చిన్నారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వీధికుక్కల బారిన పడకూడదని పేర్కొంది. సుమోటోగా విచారణకు స్వీకరించిన విషయం కూడా ఉన్న పీలేరు పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం.

పిల్లల్లో అనారోగ్యమా నిర్లక్ష్యం వద్దు-ప్రధాన వైద్యాధికారి గిరీష

విశాలాంధ్ర-పీలేరు: వాతావరణం మార్పుల దృశ్య శిశువుల్లో కలిగే అనారోగ్య సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా వైద్య నిపుణుల తక్షణ చికిత్స మరియు సూచన సలహాలు పొందాలని తలుపుల ప్రధాన వైద్యాధికారి గిరీష సూచించారు. గూడరేవుపల్లి ఫ్యామిలీ పిజియన్ కార్యక్రమంలో భాగంగా "అధిక వర్షాలు - పిల్లల ఆరోగ్యం" అంశంపై తల్లిదండ్రులకు అవగాహన, పిల్లలకి ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు.అధిక వర్షాల వల్ల ప్రతికూల వాతావరణం మార్పులవల్ల పిల్లల్లో జ్వరం,దగ్గు, గొంతునొప్పి విరేచనాలు, తక్షణ డాక్టర్ సలహాలు సూచనలు అవసరమన్నారు. పిల్లలకు తల్లి పాలు,కాచి చల్లార్చిన నీరు,తాజా పౌష్టికాహారం ,చేతుల శుభ్రత,వ్యక్తిగత..పరిసరాల శుభ్రత,వెచ్చటి వాతావరణ,జబ్బు చేసిన వ్యక్తుల నుండి దూరం గా ఉంచడం,సూచించిన సమయానికి వ్యాధినిరోధక టీకాలు,విటమిన్ - ఎ ద్రావణం ఇప్పించడం చేయాలన్నారు. అప్పుడే పిల్లలకు శారీరక,మానసిక ఎదుగుదల చాలినంత పొందుతారని డా గిరీష తెలిపారు.కార్యక్రమంలో ఏయన్ యం ప్రమీల, కృష్ణమ్మ,సిహెచ్ ఓ లావణ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇస్కాన్ శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు..40వేల మందికి అన్నదానం, ప్రసాద్ వితరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు పట్టణంలోని అనిబిసెంట్ మున్సిపల్ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ సభ్యులు తెలిపారు. ఈ సంధర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇస్కాన్ సంస్థ అంతర్జాతీయ సంస్థగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడిందని, ఇస్కాన్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకలలో ప్రొద్దుటూరు, కొండపేట, చెన్నూరు, మైదుకూరు, జమ్మలమడుగు, చుట్టుప్రక్కల గల జిల్లా వాసులందరూ పాల్గొంటారని తెలిపారు. ఈ మహోత్సవానికి హిందూ, ముస్లిం, క్రిష్టియన్ అనే బేధం లేకుండా ఇతర సోదర సోదరీమణులకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటింటా కరపత్రం అందజేయడం జరిగిందని, కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా 40 వేలమందికి కృష్ణ బలరాముల దర్శణానంతరం వెన్న లడ్డు ప్రసాదం మరియు సంపూర్ణ అన్న ప్రసాదంకు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. శంఖాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించడం జరుగుతుందని, భగవద్గీత భాగవతం ఉపన్యాసంతో పాటు కంస వధ నాటక ప్రదర్శణ జరుగుతుందన్నారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఏర్పాటుచేస్తున్నామని చెప్పి కొంతమంది జనాలు బయటి వాళ్లు ఇస్కాన్ సంస్థ తరపున డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ ప్రొద్దుటూరు పట్టణంలో ఇస్కాన్ సంస్థ కొర్రపాడు రోడ్డులోని వివేకానంద క్లాత్ మార్కెట్ ఎదురుగా మాత్రమే ఉందని, ఇస్కాన్ సంస్థకి విరాళాలు ఇవ్వదలచుకున్న వారు ఇస్కాన్ మందిరంలో ఉన్నటువంటి భక్తులకు మాత్రమే అందజేయాలని లేదా ఇస్కాన్ అకౌంట్ ద్వారా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిరంజన్, గోవింధనాథ్‌లు పాల్గొన్నారు.

రాచమల్లు పోలీసులకు, పోస్టల్ శాఖకు క్షమాపణ చెప్పాలి-ఇర్ఫాన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో పోలీసుల వైఖరిని నిరసిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు, అంతటితో ఆగకుండా రానున్న రోజులలో తిరిగి వైసీపీ అధికారంలోకి వస్తే పోలీసులను అవే దుస్తులుగా పోస్ట్ మ్యాన్‌లుగా విధులు నిర్వహించవలసి వస్తుందని అనుచిత వ్యాఖ్యలు చేశారని వెంటనే క్షమాణ చెప్పాలని కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష డిమాండ్ చేశారు. ఈ సంధఋంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోస్టు మ్యాన్‌లు వృతి రీత్యా ఎందులూనూ తక్కువ కాదని, పోస్ట్ మ్యాన్లకు రాచమల్లు క్షమాపణలు చెప్పాలని లేని ఎడల వారి విజ్ఞతకే వదిలేస్తానని అన్నారు. పోస్టల్ శాఖ, ఉద్యోగులపైన వైకాపా వైఖరేంటో ఈ సంఘటనతో ప్రజలకు స్పష్టత వస్తుందన్నారు. వైకాపా నేతలు ప్రభుత్వంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్న పోలీసులపైన దురుసుగా ప్రవర్తించడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారింద అన్నారు.

అవయవ దానంపై అవగాహన : కొవ్వూరు రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అవయవ దానంపై ప్రతి ఒక్కరు అవగాహణ పెంపొందించుకోవాలని కొవ్వూరు రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ అవయవదాన దినోత్సవము సంధర్భంగా కొవ్వూరు గ్రాండ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కొవ్వూరు రమేష్ రెడ్డి మాట్లాడుతూ 2003లో తనకు లివర్ ట్రాన్స్‌ఫరెంట్ జరిగిందన్నారు. ఆనాడు వరంగర్‌లోని రాయపుగుడి పూజారీ కుమార్తె లివర్ దానం చేయడం వల్ల తనకు పున: జన్మ లభించినట్లే అన్నారు. అనంతరం 2009లో కిడ్నీ మార్పిడి జరిగిందన్నారు. లివర్, కిడ్నీ మార్పిడి చేసిన తాను ఆరోగ్యంగా ఉంటున్నానన్నారు.లివర్, కిడ్నీ మార్పిడి చేయించుకున్న నేను అవయవాల దానముపై అవగాహణ ర్యాలీని 2014లో ప్రొద్దుటూరు నుండి-తిరుమలకు పాదయాత్ర చేపట్టానన్నారు. అలాగే తిరుపతి నుండి విజయవాడకు పాదయాత్ర చేపట్టి అవయావాల దానంపై అవగాహణ పెంపొందించానన్నారు. ప్రభుత్వం కూడ కిడ్నీ ట్రాన్స్‌పరెంట్‌కు నిధులు మంజూరు చేస్తున్నదని గుర్తు చేశారు.

తలపుల రైతుసేవాకేంద్రాలను తనిఖీచేసినజిల్లావ్యవసాయాధికారి

విశాలాంధ్ర-పీలేరు: మండలం లోని మేళ్ళ చెరువు, తలపుల రైతుసేవా కేంద్రాలకు అన్నమయ్య జిల్లా వ్యవసాయాధికారి శివనారా యణ బుధ వారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుసేవా కేంద్రాల ద్వారా రైతులు అన్నదాత సుఖీభవ.లబ్ధి పొందే రైతులు ఏదైనా సమస్యలున్నా పరిష్కరించు కోవాలని తెలిపారు. రైతుసమాకార సంఘంలో ఎరువుల నిల్వలను కూడా తనిఖీ చేశామని తెలిపారు. మేళ్ళచెరువులో పొలాన్ని సందర్శించి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నామని తెలిపారు. పీలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వై.వి. రమణారావు మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా సరైన మోతాదులో ఎరువులను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమలో మందల వ్యవసా యాణాభికారాణి డి రమాదేవి, అన్నమయ జిల్లా వ్యవసాయ కార్యా లయ అధికారి నవంత్, జోత్మ, బిందు, వెంకట్రమణ నాయిక్, గిరి, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సర్పంచ్ హబీబ్ భాషా

విశాలాంధ్ర- పీలేరు: వరుసగా కురుస్తున్న వర్షాల ప్రభావం వల్ల సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కార్యాలయంలో పట్టణంలోని ఐదు సచివాలయ సిబ్బందితో పంచాయతీ కార్మికులకు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఆయ వార్డులలో ఏ సమస్య వచ్చినా సిబ్బంది పంచాయతీ కార్మికులు సచివాలయ సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని తక్షణమే సమస్యలు పరిష్కారానికి దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ లతీఫ్ ఖాన్,శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్,వార్డు సభ్యులు అభిద్, నాగరాజా నాయక్,సాంబ శివ రెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ సి.రవిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీని నిర్వహించారు. ప్రతి కుటుంబం నందు దేశ భక్తి భావంను పెంపొందించుటకు ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీ స్థానిక విజయ్‌కుమార్ సెంటర్(అన్నా క్యాంటీన్) నుండి రాజీవ్ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో పురపాలక సంఘం సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన చెక్కులను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పంపిణీ చేశారు. 70మందికి 46లక్షల 64వేల 996 రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మార్తల గురివిరెడ్డి, నంద్యాల రాఘవరెడ్డి పాల్గొన్నారు.

అంతర్ జిల్లా నగల దొంగ అరెస్ట్-సీఐ మద్దిలేటి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప, కర్నూల్, అనంతపురం జిల్లాలో నగలు దొంగతనానికి పాల్పడిన తిమ్మారెడ్డి మహమ్మద్ రఫీ అనే నిందితుడిని అరెస్ట్ చేసి 50గ్రాముల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ మద్దిలేటి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్ధానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ మద్దిలేటి మాట్లాడుతూ ఈ నెల 7వ తేదిన రాజుపాళెం మండలం టంగుటూరు గ్రామంలో నివాసం ఉంటున్న వెంకటసుబ్బయ్య మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి సచివాలయానికి వెళ్లి తిరిగి ఇంటికి రాగా ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో బీరువాలోని నగలు దొంగతనం చేస్తుండగా ఎవరూ అని గట్టిగా అరవడంతో నిందితుడు తన వద్ద ఉన్న రాడ్డులో వెంకటసుబ్బయ్య తలపై రాడ్డుతో కొట్టి నగలు తీసుకొని పారిపోయారన్నారు. బుధవారం గోపాయపల్లె చెక్ పోస్ట్ వద్ద వాహణాలు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డారని తెలిపారు. అతనిని విచారించగా కడప జిల్లా ముద్దనూరు, జమ్మలమడుగు, నందటూరు, అలాగే కర్నూలు జిల్లాలోని ఓర్వకట్లు, గోవిందకొండ, చాగలమర్రి, అనంతపురం జిల్లాలోని రాప్తాడు, గార్లదిన్నె పెద్ద గురువలూరు, సింగనమల్ల పలు రకాల దొంగతనాలు చేసినట్లు తెలిపారు. పట్టుబడ్డ ముద్దాయి నుండి 50గ్రాముల బంగారు నగలు, రాడ్డు స్వాధీనం చేసుకొని ముద్దాయిని రిమాండ్‌కు పంపుతున్నామని సీఐ తెలిపారు. ఈ సమావేశంలో రాజుపాళెం ఎస్ఐ వెంకటరమణ పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు కొట్టే చెంపదెబ్బ, జీవితానికి ఇచ్చే గౌరవం

విశాలాంధ్ర-కడప వైవీయూ: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు "నషా ముక్త్ భారత్ అభియాన్" ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌లో భాగంగా, యోగి వేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్-9 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.కె. శ్రీనివాసరావు నేతృత్వంలో డ్రగ్స్ అలవాట్లకు వ్యతిరేకంగా సామూహిక ప్రమాణం తీసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వల్ల జరిగే నష్టం గురించి అవగాహన కల్పిస్తూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. మంచి సమాజ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం నివారణకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ముఖ్యమైన కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా మేము ఒక శక్తివంతమైన సందేశాన్ని ఇవ్వాలి "డ్రగ్స్‌కు కొట్టే చెంపదెబ్బ, జీవితానికి ఇచ్చే గౌరవం" అని అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ యువతను మాదక ద్రవ్యాల బారినుండి దూరం ఉంచడమే నన్నారు. వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యం. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇలా సామూహిక ప్రమాణం తీసుకోవడం, ర్యాలీలు నిర్వహించడం అభినందనీయం. ఇది సమాజంలో మంచి మార్పు తీసుకురాగలదు. మనందరం కలిసికట్టుగా మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా పోరాడుతున్న పిలుపునిచ్చారు.

'స్ట్రెస్ అండ్ మేనేజ్‌మెంట్' అనే అంశంపై శిక్షణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: స్థానిక డీఎంహెచ్ఓ కార్యాలయంలో డాక్టర్ రమేష్, ఆర్‌బిఎస్‌కే, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ పర్యవేక్షణలో "స్ట్రెస్ అండ్ మేనేజ్‌మెంట్" అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం జిల్లాలోని ఆరోగ్య సిబ్బందిలో సామర్థ్యాన్ని పెంపొందించేందుకు చేపట్టిన కార్యాచరణలో భాగంగా నిర్వహించబడింది. ఇది ఉద్యోగస్థులు ఉద్యోగ సంబంధిత ఒత్తిడిని గుర్తించడం, సమర్థవంతంగా నిర్వహించడానికి వ్యూహాలు అవగాహన చేసుకోవడంపై దృష్టి సారించింది. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆరోగ్య రంగంలో ఒత్తిడి (స్ట్రెస్) కలిగించే కారణాలు, దాని ప్రభావాలపై అవగాహన కల్పించడం, ఉద్యోగ సంబంధిత ఒత్తిడిని నిర్వహించడానికి ఉత్తమ పద్ధతులు, వ్యూహాలు. సిబ్బందితో పరస్పర చర్చలు ప్రశ్నోత్తరాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి స్టాఫ్ నర్సులు, సాదు వెంకటేశ్వర్లు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆనంద్ బాబు, ఫిజియో థెరపిస్ట్, శిల్ప సైకోయో థెరపిస్ట్‌లు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- అంబరాన్నంటిన ముందస్తు స్వాతంత్ర్యపు వేడుకలు
- మదనపల్లిలో భారీ ప్రదర్శన

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి పట్టణంలో బుధవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ ముందస్తు వేడుకలు మదనపల్లెలో కనుల పండుగగా జరిగాయి. స్థానిక మిషన్ కాంపౌండ్‌కు ఎమ్మెల్యే షాజహాన్ బాషా, టిడిపి నాయకులు, కూటమి నాయకులు, పట్టణ ప్రజలు పెద్దఎత్తున చేరుకోగా, పట్టణంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్స్, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, పట్టణ పుర ప్రజలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ప్రతి ఒక్కరి చేతిలో మువ్వన్నెల జెండాను చేత పట్టుకొని 79వ స్వాతంత్ర దినోత్సవ ముందస్తు వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, పట్టణం నలుమూలల వందే మాతరం గీతాలను వినిపిస్తూ గొప్ప ప్రదర్శన చేపట్టారు. మిషన్ కాంపౌండ్ నుంచి బయలుదేరిన ప్రదర్శన స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం మీదుగా చిత్తూరు బస్టాండ్, టౌన్ బ్యాంక్ సర్కిల్, బెంగళూరు బస్టాండ్, శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ నుంచి ఆనిబిసెంట్ వరకు సాగింది.

ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలి

విశాలాంధ్ర-నందలూరు: ప్రతి పౌరుడు తన ఇంటిపై భాగంలో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు మండలంలోని నందలూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బుధవారం హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జవాన్ దారా రత్నమయ్యను ఎంపీడీవో రాధాకృష్ణన్, డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, టిడిపి నాయకులు మోడపోతుల రాము శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశభక్తి భావనను మరింతగా పెంపొందించడంతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్వగ్రామం దేవగుడిలో స్వగృహంపై ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సతీమణి అరుణమ్మతో కలిసి బుధవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర దినోత్సవ విశిష్టతను గుర్తుకు తెచ్చారు.

గ్రీనరీని పరిశీలించిన కమిషనర్ మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరంలోని అన్ని డివైడర్ లలో పార్కులలో గ్రీనరీలను ఎప్పటికప్పుడు పరిశీలించి నగరాన్ని పచ్చదనంగా చెత్త రహిత నగరంగా ఉండాలని కడప నగర కమిషనర్ మనోజ్ రెడ్డి శానిటరీ అధికారులను ఆదేశించారు బుధవారం కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి మార్నింగ్ విసిట్లో భాగంగా నెహ్రూ పార్క్ నెహ్రూ పార్క్ నుండి సెవెన్ రోడ్స్ వరకు ఉన్న గ్రీనరీని పరిశీలించారు. సెవెన్ రోడ్స్ నుండి వినాయక నగర్ సర్కిల్ మీదగా అలంకానిపల్లి సర్కిల్ వరకు గ్రీనరీని పరిశీలించారు. పార్కులో పలు అభివృద్ధి పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగనే డ్రంపింగ్ యార్డ్ లో ఉన్న డాగ్ స్టెరిలైజేషన్ సెంటర్ ను పరిశీలించారు. స్టెరిలైజేషన్ ఆపరేషన్ రికార్డులను పరిశీలించారు. డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న సెగ్రిగేషన్ పనులను పరిశీలించారు. డంపింగ్ యార్డ్‌లో ఉన్న తడి చెత్తను, పొడి చెత్తను వేరువేరుగా డ్రమ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగనే స్వా తంత్ర్య దినోత్సవ సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను పరిశీలించారు. పెరేడ్ గ్రౌండ్ లో జరుగుతున్న శానిటేషన్ మరియు ఇతరత పనులను. వర్షం వల్ల టెంట్ లపై రైన్ ప్రూఫ్ క్లాత్‌ని ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈలు విజయ్ కుమార్ రెడ్డి, ధనలక్ష్మి, డిఈలు బాల మల్లేష్, ఏఈలు శ్రీకాంత్, చంద్రశేఖర్, అంజలికుమార్, లక్ష్మీనారాయణ, రవీంద్రనాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కడపలో కళోత్సవాలు, ఇబిఎస్‌బి పోటీలు విజయవంతం

విశాలాంధ్ర-కడప: కడపలోని పీఎం కేంద్రీయ విద్యాలయంలో బుధవారం 'కళోత్సవ్' 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఇబిఎస్‌బి)' పోటీలు ఘనంగా జరిగాయి. కడప క్లస్టర్‌లోని పలు కేంద్రీయ విద్యాలయాల విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఎస్‌కే యూనివర్సిటీ రిటైర్డ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్ డాక్టర్ ఓబుల్‌రెడ్డి విచ్చేశారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఫైనాన్స్ ఆర్ట్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ముఖ్యఅతిథి డాక్టర్ ఓబుల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ మునేష్ మీనా ఈ సందర్భంగా ప్రసంగించారు. ముఖ్యఅతిథి డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ విద్యాభివృద్ధిలో కేంద్రీయ విద్యాలయాల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. పోటీలు వివిధ విభాగాల్లో జరిగాయి. విజేతలకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. చివరగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

సుధీర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డిని స్వగ్రామం నిడిజువ్విలో బుధవారం ఎర్రగుంట్ల పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంలో సుధీర్ రెడ్డి పోలీసులపై మండిపడ్డారు. సిఐ నరేష్ బాబు తనను హతమార్చాలని చూస్తున్నాడని, తనకు ఏదైనా జరిగితే ఈయనే బాధ్యులని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ నరేష్ బాబు టిడిపికి కొమ్ముకాస్తున్నారని తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. సుధీర్‌ను అదుపులోకి తీసుకుంటున్న సమయంలో వైకాపా శ్రేణులు కొద్దిసేపు అడ్డుకున్నారు. ఎట్టకేలకు పోలీసులు మాజీ ఎమ్మెల్యేను ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్ తరలించారు.

విద్యా సంబంధిత విషయాలపై అవగాహన పెంచుకోండి: డిఈఓ

విశాలాంధ్ర-కడప: మండల విద్యా శాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు విద్యా సంబంధిత అంశాలపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి శంషుద్దీన్ సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా సంబంధిత అంశాలపై సంపూర్ణ అవగాహన పొందాలన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ భవనంలో జిల్లా స్థాయిలో హ్యూమన్ క్యాపిటల్ వికసిత్ భారత్‌లో భాగంగా స్కూలింగ్, బిల్డింగ్ బ్లాక్స్ ఒక్క రోజు వర్క్ షాపు ను సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ నిత్యానందరాజులు ఆధ్వర్యంలో నిర్వహించారు. డిఈఓ శంషుద్దీన్ మాట్లాడుతూ జిల్లా స్థాయి వర్క్ షాపును సద్వినియోగం చేయాలన్నారు. ఈ వర్క్ షాపులో చర్చించిన విషయాలను రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏపిసి నిత్యానందరాజులు మాట్లాడుతూ ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగ విలువైన సలహాలు ఇస్తే రాష్ట్ర స్థాయి అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ఎంఈఓలను, ప్రధానోపాధ్యాయులను ఐదు గ్రూప్‌లుగా విభజించి చర్చించి వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఉపాధ్యాయుల్లో పదోన్నతులు చాలా మందికి ఒక్కసారి కూడా లేకపోవడం బాధాకరమన్నారు. డిప్యూటీ ఈ ఓ రాజగోపాల్ రెడ్డి వర్క్ షాపు ప్రాధాన్యతను వివరించారు. విద్యా శాఖలో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. విభజింపబడిన గ్రూప్ లీడర్లు మాట్లాడుతూ గ్రూప్ సభ్యులతో చర్చించిన అంశాలను వివరించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమాదేవి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి, జిల్లా వైద్య శాఖ నుండి వైద్యాధికారి వెంకట చంద్ర రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు ప్లానింగ్ కో ఆర్డినేటర్ లక్ష్మీ నరసింహ రాజు, ఏఎంఓ వీరేంద్ర, జిసిడిఓరూత్ ఆరోగ్య మేరీ, ఏఎస్ఓ సంజీవరెడ్డి, ఏపివో మాధవి, ఏఏఎంఓ విజయ భాస్కర్ ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు, చక్రాయపేట, సిద్ధవటం, బద్వేల్ రూరల్, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం, బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి, కలకడ, కురబలకోట, రైల్వేకోడూరు రూరల్, పీలేరు రూరల్, తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి, మదనపల్లి రూరల్

వివరాలకు: 99855 89444